Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 30-9-42 * No. 168

315465

పత్రికలపై నిర్బంధములు: ప్రభుత్వ సమర్థన

రాష్ట్రీయ ప్రభుత్వములకీ చర్చ విశేషముల బంపెదరు

స్టేటుకౌన్సిలులో పండిత కుంజ్రూ తీర్మానమునకు ప్రభుత్వసభ్యుని ప్రత్యుత్తరము

(ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:—

స్టేటు కౌన్సిలులో పత్రికలపై నిర్బంధములను తొలగించవలె నని పండిత కుంజ్రూ తెచ్చిన తీర్మానము ఓడిపోయినది.

23 మంది ప్రతికూలముగాను 9 మంది అనుకూలముగాను ఉండిరి. సభలో నున్న పదిమంది ప్రజానియుక్తసభ్యులలోను తొమ్మిదిమంది అనుకూలముగా నమ్మకము నిచ్చిరి. ప్రోగ్రెసివు పక్షమువారు ముస్లింలీగు సభ్యులు తీర్మానమును బలపరచిరి. పోటింగు వివరములు చూస్తే ప్రజానియుక్తసభ్యులందరును యీతీర్మానమును బలపరచినట్లే చెప్పవచ్చు.

పండిత కుంజ్రూగారు చర్చకు సమాధానం చెప్పుతూ టాటన్హాముగారి ప్రసంగంలో యేమిన్నీ ఆశ కనబడలేదనికి. హోం సెక్రటరీ వాగ్దానం చేసిందల్లా యీ చర్చ నంతేను రాష్ట్రప్రభుత్వాలకు పంపుతా మనియే.

కుంజ్రూగారు చాలా గట్టిగా మాట్లాడిరి. ఏ విధంగా సెన్సారు పద్ధతి పనిచేసెనో దృష్టాంతరాలు యిచ్చిరి. ఆ విధం చూస్తే సెన్సారుల నుద్దేశించి పత్రికలపట్ల ప్రభుత్వంవారు స్పష్టమవుతుందనికి. ప్రభుత్వంవారు పత్రికలసద్భావాన్ని పొందే ప్రయత్నాలు చేయవలెనని వారుకోరిరి.

రాష్ట్రీయ ప్రభుత్వములు తమ పత్రికలు చూచు స్థానించుకొను ప్రయత్నములను దలాలుగారు ఖండించిరి.

సప్రూగారు మాట్లాడుతూ యేడురాష్ట్రాలలో శాసనసభలు లేకుండా నిరంకుశప్రభుత్వాలుండటంవల్ల పత్రికలు నిర్బంధంగా పనిచేయనియటం అవసరమని సూచించిరి.

ప్రభుత్వసభ్యుని ప్రత్యుత్తరం

టాటన్హాముగారి ప్రత్యుత్తరం పైఖరి సామ్యంగానే ఉన్నది. చాలా మెలకువతో వాదించిరి. కాని ప్రభుత్వవిధానంలో మార్పువస్తుందనే సూచన యెక్కడనులేదు. ఆయన మాటలు విషయాలను ముఖ్యంగా చెప్పిరి. ఒకటి శత్రువు కపయోగంగా ఉండే విషయాలను వేటిని ప్రచురింపనీయమని, రెండోది యీ దేశములో విప్లవోద్యమమును ప్రోత్సహింపగోరే శత్రువుల విషయంలో గూడా యీ నిబంధనే వర్తిస్తుందని, మూడోది పత్రికాశాసనములను లా-ఆర్డరులు సంబంధించినంతవరకు ఆచరణలో పెట్టటంలో రాష్ట్రీయ ప్రభుత్వాలమీదనే ముఖ్యంగా బాధ్యత ఉందని.

చర్చ వివరాలు

సర్ రిచార్డుగారు చర్చకు ప్రభుత్వపక్షమున ప్రత్యుత్తర మీయటానికి ముందు దలాలుగారు, పి. యన్. సప్రూగారు, హుసేను ఇమాంగారు మాట్లాడిరి.

దలాలుగారు తీర్మానాన్ని బలపరుస్తూ యుద్ధసమయంలోను, శాంతి సమయంలో పత్రికానిరోధములు కొంతవరకు కుంజరచ్చు గాని అవైనా మిలిటరీ అవసరాలకు ఉండవలసినవాటికన్న ఎక్కువ ఉండరాదనికి.

నిజమైనవార్తలు కావలెను

పి. యన్. సప్రూగారు తీర్మానాన్ని బలపరుస్తూ ఈవిధంగా నిరోధాలు ఉండటం వల్ల ప్రజలు పత్రికలలో పడేవాటిని నమ్మలేరు. ప్రభుత్వంవారు ప్రజలను నమ్మవలసిందిగా కోరేదానికంటె యెన్నో రెట్లు యెక్కువ అల్లరులు జరిగినట్లు తలంచెదరు. మిత్రమండలి రాజ్యాన్ని కోరుకూ, వారితో సహకారాన్ని చేయుటకు సిద్ధంగా ఉన్నమేము వారికి ఉన్నదున్నట్లు సత్యం అంతా తెలుస్తూ ఉండటం ముఖ్యమని కోరుకున్నాము. అటే ప్రజలున్ను కోరేది అనికి.

హుసేను ఇమాంగారు తీర్మానాని కనుకూలంగా మాట్లాడుతూ "ఇప్పుడున్న క్లిష్టపరిస్థితులలో ప్రభుత్వంవారు పత్రికలపై నిరోధముల పెట్టవచ్చుకాని దానికికూడా కొంత హద్దు ఉన్నదనికి.

సర్ రిచార్డు టాటెన్‌హాంగారి జబాబు

దేశీయాంగశాఖ కార్యదర్శి సర్ రిచార్డ్ టాటెన్‌హాంగారు చర్చకు సమాధానంగా ప్రభుత్వం తరఫున ఇట్లా మాట్లాడారు:—

"హోం డిపార్టుమెంటుకు సంబంధించని విషయాలను కొన్నిటిని గురించి కూడా తీర్మానోపపాదకులు మాట్లాడారు. ఏనప్పటికీ, నేను ప్రభుత్వపక్షానజబాబిస్తున్నాను. కాబట్టి వాటికి కూడా సమాధానాలు యిస్తాను. పత్రికలకు సలహా యిచ్చే విషయంతో హోండిపార్టుమెంటుకు సంబంధం లేదు. ఏనప్పటికీ, ఉపపాదకులు సూచించిన సందర్భాల్లో ఆయా ప్రెస్ అడ్వయిజరులు లేదా విధి నిర్వహణంలో ఏమైనా అతిగా చరించినట్లయితే ఇన్‌ఫర్మేషన్ శాఖవారు వాటిని పరిశీలించి, తగిన ఉత్తరువులను యివ్వగలరు.

మిలిటరిశాఖవారి వార్తల పరిశీలన

విదేశపత్రికా విలేఖరులపైన నిర్బంధాల విషయం హోం డిపార్టుమెంటుకు సంబంధించినదికాదు. వారు తమ పత్రికల కంపెడి వార్తలపైని హోం డిపార్టుమెంటుకు అధికారంలేదు. ఈ వార్తల పరిశీలన మిలిటరీశాఖకు సంబంధించింది. అది రహస్యంగా వుండితీరాలి. ఈదేశాన్నుంచి విదేశాలకు పంపించే వార్తలన్నీ సీక్రెట్ లెటర్ద్వారా వస్తుంటవి. వాటిని శత్రువు చదవటానికి అవకాశంవుంది. కాబట్టి, ఈ విషయం మనసులో వుంచుకోవలసి వుంటుంది. అదీగాక 'ఇంటర్నేషనల్ న్యూస్' విలేఖరి రేడియోలో ప్రసంగిస్తూ ఇండియాలో పత్రికలపై విధించిన నిబంధనలలో కొత్తేమీలేదనీ, ఎక్కడనూ ఇలాంటివి జరిగేవేననీ, బొంబాయి అ. భా. కాం. సంఘం జరిపిన బహిరంగసభలూ నిబంధనలు నామమాత్రంగా అమలు జరుపబడ్డవనీ చెప్పాడు.

రూజ్‌వెల్టుప్రకటనలు సెన్సరు చేయబడలేదు

మూడో జట్టు ప్రసంగంలో బ్రిటిషు అధికారులు చేయి చేసుకున్నారని కొంతకాలం క్రిందట ఆరోపించబడింది. ఈవిషయమై జాగ్రత్తగా విచారణలు జరిపినాము. ఇంతవర కెన్నడు గాను యుద్ధపట్టు ప్రసంగాల్లో ఇక్కడిఅధికారులు ఒక్కమాటనైనా మార్చలేదు.

పత్రికలపట్ల ప్రభుత్వంవైఖరి

పత్రికలవిషయంలో ప్రభుత్వంవారు పైకొన్న చర్యలేవైనా ముందుగా యెంతో ఆలోచించి, ప్రజాక్షేమాన్ని, పత్రికల హక్కులనుగురించి జాగ్రత్తగా యోచించిన నిమ్మటనే అట్టి చర్యలు పుచ్చుకున్నాము. పత్రికలయొక్క ప్రాముఖ్యతగాని, వాటి పలుకుబడిగాని తెలియనివారులేరు. పత్రికలతో సహకార సామరస్యములు నెరపవలెనని తెలియనంతటి అప్రబుద్ధులు గారు ప్రభుత్వంవారు. ఈ సంబంధాన్ని పోషించవలెనని, కోరితే యింకా వృద్ధి చెయ్యవలెననీ హోండిపార్టుమెంటువారి వుద్దేశంకూడానూ. సలహాదారుల సంఘనిర్మాణ పద్ధతి ప్రవేశపెట్టబడినది మొదలు యిప్పటివరకు, మధ్యలో యెన్ని అంతరాయాలు ఎన్నిచిక్కులు ఎదురయించినప్పటికీ ఒక్కరూపం మాత్రం కలగజేసింది. అదేమంటే, పత్రికా సంపాదకులకూ, ప్రభుత్వ ప్రతినిధులకూ పరస్పర సంబంధాలను వృద్ధిచేసింది. అనేకమంది ప్రముఖ సంపాదకులవల్ల ప్రభుత్వంవారు ఎంతో సహాయాన్ని పొందినారు. ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకొని, ఒకరి వుద్దేశాలను వొకరు గౌరవించారు. అంతేగాక, యుద్ధారంభం నుంచి సర్వత్రపైన అడ్వయిజరులుగా వున్న పెద్ద మనుష్యులిరువురు ప్రభుత్వానికి విశేషంగా తోడ్పడుతున్నారు. వీరిరువురూ ఈ దేశంలోని పత్రికా సంపాదకులందరియొక్క విశ్వాసానికీ, గౌరవానికీ పాత్రులైనారు. వార్తాపత్రికల విషయంలో చట్టంప్రకారం కేంద్రప్రభుత్వమూ, రాష్ట్రప్రభుత్వాలు కూడా శాసనాలు చెయ్యవచ్చు. ఉత్తరువు లివ్వవచ్చు. ఐతే, శాసనాన్ని అమలు జరపటం మాత్రం రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించినది. కేంద్రప్రభుత్వం విభాగాన్ని రాష్ట్రప్రభుత్వాలకు సూచించవచ్చు. అట్లా సూచించింది కూడాను. ఐనా, ఆ విధానాన్ని అమలుజరపటంలోనూ, అందువల్ల పరిస్థితుల్లో కలిగేమార్పేమో నిర్ణయించటంలోనూ రాష్ట్రప్రభుత్వాలకే అధికారం వుంటుంది. మిలిటరి కారణాలవల్ల చాలాపరిమిత అవసరమని ఉపపాదకులను, తదితర సభ్యులను గమనించినందుకు సంతోషిస్తున్నాను.

సైనికాధికారుల వైఖరి

"ప్రభుత్వంవారి వుద్దేశమేమో హోం మెంబరు భారతశాసనసభలో విశదీకరించేవున్నాడు. (1) అల్లరులు జరిగినప్పుడు వాటిని గురించి చాలాభాగం ప్రచురించకుండా తొక్కిపట్టటం,— ఇది యెందుచేతంటే వీటిని ప్రచురించేట్టయితే జపానువారిని ఈ దేశంమీదికి సంతోషింపజేయటం అవుతుంది. (2) ఈఅల్లరులు ఒకచోట యున్ను యిండియాలో ప్రజలు అధికమైన త్యాగమును చేయనక్కరలేకుండానే యిండియాకు లభించుటకు తగినసన్నితిగతులు యిండియాలో ఏర్పడనుండా మరేదీన్నీ కూడా నిరోధింపజాలదు. ఇంకా చాలాదీర్ఘమైనకాలము వరకున్ను యిండియాలో యిటువంటిస్థితిగతులనుయేర్పరుచుటకు తగినసామర్థ్యము భారతీయుల కిప్పుడులేదు. ఆసామర్థ్యము కలిగే వరకును భారతదేశాభివృద్ధికొరకు భారతీయులు శాంతముగా పనిచేస్తూ వుండవలెను. సమానలాభనష్టములు గల యితర దేశములతో యిండియా దేశమునకు స్థిరమైన సంబంధము యేర్పడవలెను.

ఇండియా సముద్రమును యీ సముద్రమార్గములను యిప్పుడు రక్షిస్తూవున్న దేశములవారితో యిండియా స్నేహభావమును కలిగియుండుట ఇండియా కిప్పుడు మిక్కిలి ముఖ్యమైన సమస్యయై వున్నది. ప్రపంచ రక్షణకున్ను వ్యాపారమునకున్ను మధ్యధరా సముద్రము ప్రాచీనకాలమున నేలాగు ముఖ్యతమముగా వుండేదో ఆలాగే యిప్పుడు యిండియా దేశము యొక్క రక్షణకున్ను వ్యాపారమునకున్ను యిండియాదేశము ముఖ్యతమమై వున్నది. ఇండియా సముద్రము చుట్టును వున్న అన్ని దేశములకున్ను యీ సముద్రము ప్రకృతిసంబంధమైన లంకెగా వున్నది. నాయకస్థానమును బడయవలెనని యిండియాదేశము నిరర్థంతరముగా కోరవచ్చును.

యిండియాలో ప్రజలు అధికమైన కష్టములతో కూడివున్న మాట నిజమే అయినప్పటికిన్ను దీనిని పరిష్కరించుట అసాధ్యముకాదు. ఇది పరిష్కరించబడును. భారతీయులు స్వదేశరక్షణమునకు తగినయేర్పాటులను చేయుట కింకా కొంతకాలము పడుతుంది. ఇండియా పూర్తిగా వంటరిగా వుండగలిగే వరకున్ను బ్రిటిషు కామనువెల్తులో స్వాతంత్ర్యముగల భాగస్వామిగా వుండి కామనువెల్తులోని యితర దేశములతో సంబంధము కలిగియుండినచో యిండియాకు చాలాలాభము కలుగుతుంది. బ్రిటిషు కామనువెల్తులో భాగస్వాములుగా వున్న దేశములనుంచి కామనువెల్తు మిక్కిలి కొద్దిగానే రాబడుతోంది. ఆదేశములకు అత్యధికముగా యిస్తోంది. ఈ సౌకర్యములు మరే సంఘములోను భాగస్వాములుగా వున్నవారికి లభించుట లేదు."

కాంగ్రెసువైఖరి

ఏకోణంనుంచి పరిశీలించినా మాత్రమే పట్టువలతో కోరుతున్న రాజ్యాంగవిధానమును యిండియాలో యేర్పరచిన యెడల అది స్థిరంగా వుండదు. గాంధియున్ను కాంగ్రెసు వాళ్ళని ఏకపక్షముగా గలిగిన గాంధిసహకారులు మిక్కిలి కొద్దిమందియున్ను తాము నిర్ణయించిన విధానమునే యిండియాలో వెంటనే అమలులో పెట్టవలెనని కోరారు. యిదే వీరి ఆశయము. తమ ఆశయమునకు బ్రిటను దొరలనుచూచి నవలంబించేలాగు నిర్బంధించుటకే దేశీయులందరున్ను సర్వవినాశకరమైన సమష్టిసత్యాగ్రహమును జరుపవలెనని వీరు యిటీవల ఒక తీర్మానము చేశారు. ఇది నెరవేరితే యిండియా ప్రభుత్వంవారి అధికారము స్తంభించిపోకుండ పనిన్నీ అందువల్ల బ్రిటను కాపాడవంవారు తమకు సాదాక్రాంతులై తమ మనుషులకు అంగీకరిస్తారనిన్నీ వీరు ఆశించారు. ఇది నెరవేరియుండిన యెడల యిండియాలో యిప్పుడు జరుగుతూవున్న యుద్ధసన్నాహములన్నీ కూడా నిలిచిపోయి వుండును. యుద్ధానంతరము యిండియాకు స్వాతంత్ర్యమున్ను యిండియాలోని ప్రజలలో ఐకమత్యమున్ను కలుగుటకు ఘనమైన మూలాధారము యేర్పడుటకు కూడా అవకాశములేకుండా పోయి వుండును. కనుక దీని నడచివేయుట కూడా భారత సమస్యను పరిష్కరించుటకు జరుగుతున్న ప్రయత్నములో ఒకముఖ్యభాగమే.

భారతరక్షణ

ఇండియా దేశరక్షణమే మొదటిసమస్య. ఇండియాలో శాంతి యేర్పడినయెడల ప్రపంచములో ప్రథమ గణ్యములైన దేశములు తమ దేశములను రక్షించుకొనుటకు యోగ్యముగా వుండవలని పరికరము లన్ని

(3-వ పేజి చూడుడు)

భారతదేశ సమస్య

చిక్కులతో కూడినదైనను పరిష్కార సాధ్యమైనదని అమెరి విశ్వాసము

అధికారవాంఛతో ఉద్యమాన్ని కాంగ్రెసు ప్రారంభించినదను ఆరోపణ

లండను, సెప్టెంబరు 29:—

నేటిదినం లండనులో ఇండియా మంత్రి అమెరిగా రుపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

"ఇండియాదేశ సమస్య అత్యధికములైన కష్టములతో కూడివున్నమాట నిజమే అయినప్పటికిన్ను దీనిని పరిష్కరించుట అసాధ్యముకాదు. ఇది పరిష్కరించబడును. భారతీయులు స్వదేశరక్షణమునకు తగినయేర్పాటులను చేయుట కింకా కొంతకాలము పడుతుంది. ఇండియా పూర్తిగా వంటరిగా వుండగలిగే వరకున్ను బ్రిటిషు కామనువెల్తులో స్వాతంత్ర్యముగల భాగస్వామిగా వుండి కామనువెల్తులోని యితర దేశములతో సంబంధము కలిగియుండినచో యిండియాకు చాలాలాభము కలుగుతుంది. బ్రిటిషు కామనువెల్తులో భాగస్వాములుగా వున్న దేశములనుంచి కామనువెల్తు మిక్కిలి కొద్దిగానే రాబడుతోంది. ఆదేశములకు అత్యధికముగా యిస్తోంది. ఈ సౌకర్యములు మరే సంఘములోను భాగస్వాములుగా వున్నవారికి లభించుట లేదు."

కాంగ్రెసువైఆరోపణ

ఏకోణంనుంచి పరిశీలించినా మాత్రమే పట్టువలతో కోరుతున్న రాజ్యాంగవిధానమును యిండియాలో యేర్పరచిన యెడల అది స్థిరంగా వుండదు. గాంధియున్ను కాంగ్రెసు వాళ్ళని ఏకపక్షముగా గలిగిన గాంధిసహకారులు మిక్కిలి కొద్దిమందియున్ను తాము నిర్ణయించిన విధానమునే యిండియాలో వెంటనే అమలులో పెట్టవలెనని కోరారు. యిదే వీరి ఆశయము. తమ ఆశయమునకు బ్రిటను దొరలనుచూచి నవలంబించేలాగు నిర్బంధించుటకే దేశీయులందరున్ను సర్వవినాశకరమైన సమష్టిసత్యాగ్రహమును జరుపవలెనని వీరు యిటీవల ఒక తీర్మానము చేశారు. ఇది నెరవేరితే యిండియా ప్రభుత్వంవారి అధికారము స్తంభించిపోకుండ పనిన్నీ అందువల్ల బ్రిటను కాపాడవంవారు తమకు సాదాక్రాంతులై తమ మనుషులకు అంగీకరిస్తారనిన్నీ వీరు ఆశించారు. ఇది నెరవేరియుండిన యెడల యిండియాలో యిప్పుడు జరుగుతూవున్న యుద్ధసన్నాహములన్నీ కూడా నిలిచిపోయి వుండును. యుద్ధానంతరము యిండియాకు స్వాతంత్ర్యమున్ను యిండియాలోని ప్రజలలో ఐకమత్యమున్ను కలుగుటకు ఘనమైన మూలాధారము యేర్పడుటకు కూడా అవకాశములేకుండా పోయి వుండును. కనుక దీని నడచివేయుట కూడా భారత సమస్యను పరిష్కరించుటకు జరుగుతున్న ప్రయత్నములో ఒకముఖ్యభాగమే.

భారతరక్షణ

ఇండియా దేశరక్షణమే మొదటిసమస్య. ఇండియాలో శాంతి యేర్పడినయెడల ప్రపంచములో ప్రథమ గణ్యములైన దేశములు తమ దేశములను రక్షించుకొనుటకు యోగ్యముగా వుండవలని పరికరము లన్ని

(4-వ పేజి చూడుడు)

ధరల కంట్రోలు

ప్రస్తుత పద్ధతులు నిష్ప్రయోజనమైనవి

స్టేటుకౌన్సిలులో పండిత కుంజ్రూవిమర్శ

చక్కెర, ఉప్పు, కిరసనాయిలు, బట్టలధరలు కంట్రోలు చేయవలెనను కోరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:—

నేడు స్టేట్ కౌన్సిలు సభలో ఇండియా ప్రభుత్వంవారి ధరల కంట్రోలు విధానము విషయమై పండిత కుంజ్రూగారు ప్రతిపాదించిన తీర్మానముపై చర్చ పూర్తికాకముందే సభ సమావేశము అంతమొందెను. ఈ తీర్మానముపై చర్చబడ్జెటు సమావేశములో ముగింపబడును.

పండిత కుంజ్రుగారి తీర్మానము

పండిత కుంజ్రూగారు ఈ క్రింది తీర్మానము ప్రతిపాదించిరి:—

ప్రస్తుత ధరల కంట్రోలు పద్ధతి తగినట్టుగా లేకపోవుట మాత్రమే గాక, నిష్ప్రయోజనము గూడ నైనది. ఈ పద్ధతి తొలగించి, ప్రభుత్వంవారే స్వయముగా యిప్పటికంటె యెక్కువ వస్తువుల ధరలను కంట్రోలుచేయు పద్ధతి నవలంబింపవలెను. ప్రభుత్వంవారు నవలంబించు విధానము ప్రధానవస్తువుల సప్లయి, సరఫరాలకును ధరలకును వర్తింపవలెను. మరియు నీపద్ధతి ఉత్పత్తిదారుల యొక్కయు, వస్తువుల నుపయోగించువారియొక్కయు, దళారీల యొక్కయు క్షేమమును కాపాడునట్టిదిగా నుండవలెను."

క్రొత్తపద్ధతి అవసరము

తీర్మానమును ప్రతిపాదించుచు పండిత కుంజ్రూగారిట్లు చెప్పిరి:—

నేను సూచించు పద్ధతి భారతదేశములో నెన్నడు అవలంబింపబడియుండలేదు. ప్రస్తుత పద్ధతి తగినట్టుగాలేదు. అది నిష్ప్రయోజనమైనది. కనుక క్రొత్తపద్ధతి అవలంబించుటవసరము. ఎక్కువ ఆహారపదార్థములను పండించుటకు కిడివరకే ప్రభుత్వంవారు పూనుకొనియున్నారు. బియ్యము తప్ప తక్కిన ఆహారపదార్థములన్నియు దేశావసరములకు సరిపోవునంతగా నుండునని ఊహించుచున్నాను.

సైన్యమునకు ఆహార పదార్థములు విశేషముగా కొనుటవల్ల ధరలుపెరుగుట సంభవించుచున్నది. రవాణాసౌకర్యములు తగినంతగా లేకపోవుటవల్ల స్థితిగతులు మరింత

(4-వ పేజి చూడుడు)

యుద్ధ ఆశయము

యుద్ధానంతరం గాక యిప్పుడే అమలుజరుప వలెను

భారతసమస్య విషయమై అమెరికా సెనేటుసభ్యుల అభిప్రాయము

వాషింగటను, సెప్టెంబరు 29:—

అమెరికా సంయుక్తరాష్ట్రాలు సెనేటు సభ్యులు బాల్ గారు ఇండియా దేశం యుద్ధంలో అశక్తంగా వుండకూడదు చేయవలెనని కోరుతున్న ఒక సంఘంవారి సభలో నేడు వుపన్యసిస్తూ యీ విధంగా చెప్పిరి.

"యుద్ధములో జయము కలుగుటకున్ను యుద్ధానంతరము ప్రపంచములో శాంతి యేర్పడుటకున్ను కూడా యిండియా సమస్యను వెంటనే పరిష్కరించవలె నని చెప్పను. ఇండియా సమస్యను వెంటనే పరిష్కరించినట్టయితే ప్రపంచంలో అన్ని దేశాలకున్ను కూడ నాలుగుస్వాతంత్ర్యములున్ను లభించునని నా నిశ్చయమంతేలివారు మనస్ఫూర్తికముగా కోరుతున్నారు" అన్న గట్టిదమ్మకము జపానువారికి వశపరుచుకోబడిన జావా, సుమాత్రా, బర్మా, తాయిలాండు, మంచూరియా, మొదలైన అన్నిదేశాలలోను నివసిస్తున్న ఆసియాఖండవాసుల కందరికిన్ని కూడా తప్పకుండా కలుగుతుంది. అందువల్ల పసిఫిక్ యుద్ధరంగములో మిత్రమండలికి అపారమైన బలాధిక్యత కలుగుతుంది. మిత్రమండలివారు యుద్ధానంతరము ప్రపంచములో శాంతిని నెలకొల్పుటకు సంబంధించిన తమ ఆశయములను యిప్పుడే యీ యుద్ధతీవ్రతలోనే సమకూర్చవలెను. అందు కతగిన స్వరూపమును తమ ఆశయములకు యిచ్చుటయొక్క అవశ్యకతకు సమగ్ర భారతసమస్య అత్యధికమైన ప్రాముఖ్యతనిస్తూ వున్నది. గనుక యిండియాసమస్య మిత్రమండలి దేశాలకన్నిటికిన్ని కూడా సంబంధించినదే గాని వక్ర బ్రిటనుకు మాత్రమే సంబంధించినది కాదు."

వెస్పరుగారి వుపన్యాసము

అటు పిమ్మట యీ సభలో సెనేటు సభ్యుడు వెస్పరుగారు కిందిగా చెప్పారు.

"యుద్ధములో జయముకలుగుటయే మన కందరికీ కూడా యిప్పుడు ముఖ్యతమమైన కర్తవ్యము గనుక యుద్ధములో జయము కలుగుటకు నిరోధకమైన వ్యక్తిద్వేషములు, తాత్కాలిక విరోధములు, అభిప్రాయభేదములు, మతభేదములు మొదలైనవాటి నన్నిటిని మన మందరమున్ను పూర్తిగా మరచిపోవలెను. యుద్ధములో జయముకలుగుటకు నిరోధములను కలిగించే వ్యక్తులున్ను జనసమూహములున్ను కూడా తమగొంతుకలు తామే కోసుకొన్నవారవుతారు. ఇండియాసమస్య పరిష్కరించబడక పోవడానికి బ్రిటను యిండియాదేశాలవారికి సమాధానము కుదరకపోవుటవక్రమే నిరోధముగా వున్నదే గాని మరేనిరోధములున్ను లేవు. పీటిదుర్వ్యయం ఎంతమాత్రమూ అసాధ్యముకాదు. తమదేశములు శత్రువులవశము కాకుండా వాటిని రక్షించుకొనవలసిన ఆవశ్యకత బ్రిటను యిండియాదేశాల వారికి సమానంగానే వుంది."

నాజిపార్టీసభలో నేడు హిట్లరు ఉపన్యసించును

బర్లిను సెప్టెంబరు 30:—

నేడు బుధవారం సాయంకాలం నాజీ పార్టీ సభలో హిట్లరు ఉపన్యసించునని జర్మను రేడియో ప్రకటింపబడెను.

రూజువెల్టుకు మహాత్ముని సందేశం

బ్రిటను ఇండియాతగాదాలో మధ్యవర్తిత్వం నలుపవలెనను కోరిక

న్యూయార్కు, సెప్టెంబరు 30:—

గాంధిమహాత్ముడు గాంచిన సూచనను అమెరికా యుపయోగించి ఇండియాలోను అన్యత్రాను సన్దర్భ జి. జి. వింగుగారు దేశము బలపరచి.

భారతదేశ స్వయంప్రతిపత్తి స్వాతంత్ర్యాంశముపై బ్రిటిషువారికిని భారతీయులకును మధ్య యేర్పడిన ప్రతిష్టంభనములో సమిష్టిగా మధ్యవర్తిగా నుండవలెనని ప్రార్థించుచు గాంధి మహాత్ముడు స్వయముగా ప్రసిడెంటు రూజువెల్టుకు పంపిన సందేశము తాను ప్రసిడెంటుకు అందజేసినట్లు అమెరికా ప్రభుత్వ యీయీ ప్రసిడెంటుగారు ఇటీవల బయటపెట్టిరి. యీయీ ప్రసిడెంటుగారు యీ కేలనే అమెరికాకు తిరిగి వచ్చిన.

WANTED

WANTED 250 CANDIDATES FOR Railway Services as Station Masters, Guards, Signallers, Ticket-collectors. Free quarter. Railway fare paid. Scholarship *Rs. 80. Apply with 0-1-6 to Director,* All-India Railway Commercial & Telegraph School, Daryaganj, Delhi.

"WANTED A FULLY QUALIFIED and experienced graduate Steno-typist. Salary according to qualifications and experience. Apply immediately with copies of certificates and particulars of caste, age and qualifications and salary desired, to The General Manager, Sugar Factory, Vuyyuru. (Kistna Dt.)"

ప్రకటన

"తెలుగు యింగ్లీషు చదువుకొని యుండి ఆయిలు యింజనులు గ్యాసు యింజనులు విషయమై సంపూర్ణజ్ఞానము అనుభవముకలిగి వాటిని సమర్థతతో మరమ్మతు చేసి సక్రమముగా నడుపగల డ్రైవరు కావలెను. వివరములతో మాకు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు, పందలపాక, తూర్పుగోదావరిజిల్లా."

పెండరులు

"సూక్ష్మ ఉపయోగార్థము కొయ్యసామానులు (furniture) సప్లయి చేయగోరువారు 21-10-42 తేదీ 3 గంటలలోగా సీలువేసిన టెండర్లను రూ. 100/- డిపాజిట్టుతోపాటు పంపుకోవలెను. టెండరు నోటిఫికేషన్ తదితరవిషయములు (Specification) కోరువారు రూ. 3 ఫీజు పంపి ఆఫీసునుంచి తెప్పించుకోవచ్చును.

అనంతపురం, 28-9-42. } ఆర్. కోటీశ్వరరావు, పర్సనల్ అసిస్టెంటు, స్పెషల్ ఆఫీసరు, జిల్లాబోర్డు.

నోటీసు

చిత్తూరుజిల్లా జడ్జికోర్టులో
O. P. No. 34 of 1942

మనువుదార్లు:—(1) టి. ఎమ్. మునగవల్ల అమ్మాళ్, (2) మైనరు టి. ఎమ్. సంపత్ కుమారన్, బై నెక్స్టు ఫ్రెండు టి. ఎమ్. మంగవల్లి అమ్మాళ్.

మరణించిన చిత్తూరు టి. ఎమ్. భావ్యం అయ్యంగారుకు రావలసిన అప్పులరు. 17,444-10-8 ను రాబట్టుటకై ఇండియన్ సక్సెషన్ ఆక్టు 372 సెక్షన్ మేరకు వారస సర్టిఫికేటును యిప్పించవలెనని మనువు దాఖలుచేసి యున్నందున సదరు మనువు 16-10-42 తేదీకి ఉదయం 11 ఘంటలకు విచారణకు వేయబడి యున్నదనే విషయము అందరికిన్ని తెలియచేయడమైనది.

చిత్తూరు, 29-9-42. } T. S. నరసింహాచార్యార్, మనువుదార్ల వకీలు.

వేలము అమ్మకము

నంద్యాల డి॥ ము॥ కోర్టు ఫైలులో వాది బోనగిరి చిన్న యల్లాలు గను, ముఘం నరసింహులు మరి నలుగురు ప్రతివాదులుగను వుండు ఓ. యస్. 297/40 గల దావాలో శిరువెళ్ల తాలూకా రుద్రవరం గ్రామములో గల "గనలక్ష్మి జిన్నింగు అండ్ ప్రెస్సింగు ఫ్యాక్టరీ"ని, అందులో గల సామానులను, 1942 సం॥ము నవంబరు నెల 1-వ తేదీన, సదరు ఫ్యాక్టరీ ఆవరణములో, బహిరంగముగా వేలముచేయబడును. వివరములు కావలసినవారు యీ క్రిందివారికి వ్రాసిన తెలుపబడును.

నంద్యాల, 26-9-42. } యం. సుబ్బారెడ్డి, బి. ఏ. బి. ఎల్. అడ్వకేటు, కమీషనరు.

అడ్రెస్ మార్పు

మద్రాసు, త్యాగరాయనగరు, నెం. 1 తిరుమలైపిళ్ల రోడ్ నందున్న సౌత్ యిండియా కో-ఆపరేటివు యిన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్ ఆఫీసు, 1942 సెప్టెంబరు 30 వ తేదీ లగాయతు మామూలు స్థలముకు అనగా, మద్రాసు జి. టి. చార్లర్డు బ్యాంక్ బిల్డింగ్సుకు మార్చబడును. ఇంతటి నుండి ఉత్తర ప్రత్యుత్తరాలు మద్రాసు పో. బా. 182, నెంబరుకు వ్రాయగోరెదము.

వి. వెంకటాచలం, ఎం. ఏ., బి. ఎల్. సెక్రటరీ.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ భాద్రపద బ॥ సప్తమి 1942 సం॥ అక్టోబరు 1 గురువారం

సూ॥ స॥ రా॥ 12-50 మ్రు॥ రా॥ 9-10 వర్జ్యం లేదు.

బు॥ అష్టమి అక్టోబరు 2 శుక్రవారం

సూ॥ అ॥ రా॥ 2-57 ఆరు॥ రా॥ 11-48 వర్జ్యం ఉ॥ 6-29 మొ॥ 8-15 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 30 తేది బుధవారము

పత్రికలపైనిర్బంధములు

పత్రికలపై ప్రభుత్వమువారిపుడు అమలు జరుపుచున్న నిర్బంధముల గురించి, స్టేటు కౌన్సిలు సందు హృదయనాథ కుంజ్రూగారు దెచ్చిన ప్రతిపాదనపై చర్చకు, దేశీయాంగ కార్యదర్శి యగు సర్ రిచార్డు టాటన్ హాంగా రొసగిన సమాధానము, ఏమాత్రమును సంతృప్తికరముగ లేదని చెప్పవలసియున్నది. టాటన్‌హాంగా రీ సందర్భమున, కొన్ని విషయములు శత్రులకు తెలియకుండ కాపాడవలసియున్న దనియు, సైనికకారణముల చే కొన్ని వార్తల నిషేధింపవలసి వచ్చిన దనియు నుడివిరి. శత్రులకు పయోగపడు విషయముల నిషేధమును గురించి యెట్టి ఆక్షేపణయును లేదు. అట్టివానిని నిషేధింపరాదని యెవరును చెప్పుట లేదు. కుంజ్రూగారి తీర్మానము సందు గూడ అట్టి నిషేధమున కెట్టి ఆక్షేపణయును లేదని స్పష్టముగనే తెలుపబడెను. ఈ దేశమునందలి రాజకీయపరిస్థితులకు సంబంధించిన వార్తలకు సంబంధించిన నిషేధమును మాత్రమే, కుంజ్రూగారు గాని భారతప్రజా బాహుళ్యము గాని ఆక్షేపించుచున్నది.

ఈవిషయమునకు సంబంధించిన వార్తలు శత్రుల కుపయోగపడునని నిషేధముల గన్పించినట్లు టాటెన్ హాంగారైనను నుడువుటలేదు. ఒకవేళ శత్రువు లీవిషయముల దెలియకుతూహలపడుచుండిరని అనుకొనినను- రేడియోద్వారా గాని, వైర్‌లెస్‌ద్వారాగాని పంపబడినపుడు మాత్రమే, ఆ వార్తలు శత్రులకందుటకు వీలగును. దేశమున వార్తాపత్రికలలో ప్రకటింపబడు వార్తలు—అట్టిపత్రికలు విదేశములకు చేరునని తలంచిననుగూడ—అవి జరిగినపిదప, ప్రచురింపబడిన పిదప ఎంతయో కాలమునకు గాని విదేశములకు చేరవు. అందుచే పత్రికలయందీ వార్తల ప్రచురించుటవలన — దేశరక్షణ కేర్పడు అపాయ మెద్దియు నుండదు. ఇక నీ వార్తల నిషేధించుట వలన, దేశమునందలి నిజ పరిస్థితులను, ఆంగ్లదేశము నందలి ప్రజలకును, అమెరికా మొదలగు ప్రదేశములందలి ప్రజలకును దెలియకుండ మరుగుపరుచు టొక్కటే, అధికారవర్గమువారి యుద్దేశమని తలంపవలసియున్నది. ఇది భారతదేశము నెడలను, బ్రిటిషు ప్రజలయెడలను గూడ గొప్ప అపచారము. ప్రస్తుత మీ దేశమునందలి పరిపాలనావిధానము లన్నిటికినిగూడ, బ్రిటిషు ప్రభుత్వము పార్లమెంటులద్వారా ఆంగ్లప్రజలే బాధ్యులు. అందుచే ఈ దేశమునందలి అశాంతిని నివారించుట కవసరమగు మార్పుల గావింపవలెననినచో ఈ దేశమునందలి నిజమగు స్థితిని వారెప్పటికపుడు దెలిసికొనవలసి యున్నది. అట్టి అవకాశము లేకుండ, వార్తాప్రచురణను నిషేధించుటవల్ల, అధికారవర్గమువారు, ఆంగ్లప్రజలను అజ్ఞానమునందుంచుచున్నారు. ఇంగ్లండువలెనే ఇపుడు అమెరికా కూడ, ఈ దేశరక్షణకు సేనలను పంపినది. అందుచే, ఇచటి నిజమగు స్థితిగతుల దెలియుటకు అమెరికాకు గూడ హక్కు గలదు. అందుచే నీ వార్తాప్రచురణ నిషేధమువలన మిత్రదేశములకుగూడ అధికారవర్గమువారు తీరని అపచార మొనర్చుచున్నారు.

ఈ నిషేధముల నమలు జరుపుటలో, — ప్రభుత్వమువారి రిటీవల నీరాష్ట్రమున అమలులోనికి దెచ్చిన "స్క్రూటినీ" పద్ధతి నిగురించి టాటెన్ హాంగా రిపుడు దెలిపిన వివరములు, పత్రికాసంపాదకస్థాయిసంఘాధ్యక్షుడు ప్రచురించిన ఉత్తర ప్రత్యుత్తరముల యందలి అంశములకు విరుద్ధముగ నున్నవి. ఈ పద్ధతిని తాము గమనించలేదనియు, పత్రికాసంఘమువారి సలహాపైననే అంగీకరించితిమనియు టాటన్‌హాంగా రనుచున్నారు. పత్రికాసంఘాధ్యక్షులగు కే. శ్రీనివాసన్‌గారును, కార్యదర్శి నహాసీగారును గూడ తామీ పద్ధతి కేమాత్రమును అంగీకరింపలేదనియు ఖండించియుండిరి. ఎదుటిపక్షమువారు బహిరంగముగ తామంగీకరించియుండలేదని తెలిపినపిదపగూడ, సర్ రిచార్డుటాటన్ హాంగారు ఇంకను అటులనే నుడువుచుండుటయం దర్థము గనుపింపదు. నిజముగ నీ "స్క్రూటిసీ" పద్ధతి, పత్రికావిలేఖరుల పేర్లను రిజిస్టరు చేసుకొనవలసినదిగ ఉత్తరువు గావించినపుడే ప్రారంభమైనది. రిజిస్టరు చేసుకొనినతమాత్రమున, సదరు విలేఖరులు తమ 'రిపోర్టు'లను స్థానికాధికారులకు జూపి అనుమతి నందవలసిన నిర్బంధము లేదనియు తామటుల గోరియుండలేదనియు టాటెన్‌హాంగారు నుడివిరి. భారతప్రభుత్వమువారు బహుశా అంతమాత్రమేఉద్దేశించిరేమో తెలియదు వార్తలు యథార్థమైనవిగ నుండునటుల శ్రద్ధవహించుటకు మాత్రమే తామీ రిజిస్ట్రేషను నుద్దేశించితిమనియు, ఇతరవిధముగ వానితో జోక్యము గల్గించుకొనుటకు గాదనియు టాటెన్‌హాంగా రనిరి. కాని జిల్లామేస్ట్రేటులును, ఇతరశాఖాధికారులును, విలేఖరులు వార్తానివేదికలను తమకు జూపవలసినదని ఉత్తరువుల గావించుటయే గాక కొన్ని వార్తలను సత్యములైనను పరపుటకభ్యంతరము దెలిపినట్లు నిదర్శనములు అసంఖ్యాకములుగ గలవు. అసలు ఆ వార్తలటుల అధికారులచే మార్పులకు గురిచేయబడుటయే కాక విలేఖరుల కష్టములు తొలగించుటకు పత్రికాకార్యాలయములకు చేరినపిదప, ప్రచురణకు పూర్వము ఒకే అధికారిచే పరీక్షింపబడుట—గుడ్డిలో మెల్ల యని—కొందరు సూచించియుండవచ్చును. పత్రికాసంపాదకులు తమంతదాముగ నీ పద్ధతిని గోరలేదని సర్ టాటెన్‌హాంగారే ఒప్పుకొనిరి.

టాటెన్‌హాంగారిసమాధానము, గూర్చి రాబోవువారము బొంబాయి యందు జరుగు పత్రికాసంపాదకుల సమావేశము వారు జాగ్రత్తగ నాలోచించెద రని ఆశించెదము. పత్రికావిలేఖరులు తమ నివేదికలను స్థానికాధికారులకు చూపవలెనను నిర్బంధమే గాక అన్నివిధములైన "స్క్రూటిసీ" పద్ధతిపూర్తిగ నిరాకరింపబడు నని నమ్మెదము. ఈపద్ధతిక్రింద, వార్తల సత్యాసత్యములకు ఇంకను పత్రికలే బాధ్యత వహింపవలసియున్నది. ఈ పద్ధతి పత్రికానిర్వాహకులకెంత దుర్భరమైనదో, ఇంతవరకును గల్గిన అనుభవము వలన పూర్తిగ దెలిసియుండును. అందుచే, బొంబాయి సమావేశము వారు "స్క్రూటిసీ" పద్ధతిని ఆసాంతము ప్రతిఘటించి పత్రికాస్వాతంత్ర్యమును కొంతవరకైనను కాపాడగల్గుదు రని ఆశించెదము.

స్టాలినుగ్రాడుకు దక్షిణమున యుద్ధ ప్రారంభము

డాన్‌నదివంకకు రషియనుల పురోగమనము

నగరమువైపత్తిడి తగ్గించుటకు రషియనుల క్రొత్తయెత్తులు

మాస్కో, సెప్టెంబరు 29:—

స్టాలినుగ్రాడుకు ఉత్తరమునన్నున్న రషియను సేనలలో కొన్ని స్టాలినుగ్రాడువంకకు వచ్చుచుండగా, కొన్ని సేనలు పడమరగాపోయి డాన్‌నది తూర్పు తీరమును చేరుకొన్నవని రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

స్టాలినుగ్రాడుకు దక్షిణమున రషియనులు యుద్ధం ప్రారంభించిరి. ఉత్తరముననున్న దక్షిణమునను ఈ విధంగా తాము విజృంభించినచో, నగరములోనున్న శత్రుసేనలు కొన్ని అచ్చటికి పోవుననియు నగరములో పత్తిడి తగ్గుననియు రషియనుల ఆశ.

"నగరములో ఉత్తర భాగముమీదుగా తూర్పుగా వాల్గానదీతీరమును చేరుకొనుటకు జర్మనులు తంటాలు పడుచుండగా, ఇచ్చట నగరమునకు చలువల నున్న ప్రదేశములో గల రషియనుసేనలలో కొన్ని పడమరగా పురోగమనము సాగించి డాన్‌నది తూర్పుతీరమును చేరుకొనెను.

జర్మను సప్లయిల కాటంకము

వాల్గానదీతీరమును జర్మనులు పట్టుకొన్నచో, స్టాలిన్గ్రాడులోనున్న రషియను సేనలకు సప్లయిలు సైనిక సహాయము ఎట్లు రాజాలవో, అదేవిధంగా డాన్‌నదీతీరమును రషియనులు వశపరచుకొన్నచో, స్టాలిన్గ్రాడులోనున్న జర్మనులకు సప్లయిలు సేసలు రాజాలవు స్టాలిన్గ్రాడుకు జర్మనుల సప్లయిమార్గము డాన్ నదిమీదుగా; రషియనుల సప్లయి మార్గము వాల్గానదిమీదుగా."

డాన్‌నదితూర్పుతీరమును స్వాధీనపరచుకొనుటకు ముందు మార్గమధ్యమున రెండు పట్టణములను ఒక సుస్థిరమైన కోటను రషియను లాక్రమించుకొనిరి. 42 ఫిరంగిగుండ్లను నాశనము చేసిరి. కోటను తిరిగి తీసికొనుటకు శత్రువు చేసిన ప్రయత్నము లన్నియు నిరర్థకమైనవి. డాన్, వాల్గానదుల మధ్యనున్న ప్రదేశ మీవిధంగా మరల భయంకర యుద్ధరంగముగా మారినది.

శత్రుటాంకులను కాల్బలము చెదరగొట్టుట

ఇచ్చట ఒక శత్రు టాంకుబలమును రషియను కాల్బలము టాంకు సహాయము లేకుండ చెదరగొట్టుటను బట్టిచూడగా టాంకువిధ్వంసక సామర్థ్యము రషియను సైనికుల కెంతబాగా పట్టుపడినదో ఊహించవచ్చును. కత్తెరవ్యూహముగా రెండు ప్రక్కలనుండి దాడి సలుపుట, శత్రుసేనల పార్శ్వభాగములను భేదించుట ఈ మొదలగు తంత్రములు నుపయోగించి శ్రమపడి పోరుటవల్లనే ఈ కోటనుండి రషియనులు శత్రువును తరిమివేయగలిగిరి. 8 నెలలనుండి వానలు లేకపోవుట వల్ల ఇచ్చటి నేల ఎండి బెరడుకట్టి రాయివలె నున్నది.

ఇచ్చట ఇంకను కొన్ని కోటలలో శత్రుసేనలు లేకపోలేదు."

నిజస్థితిని జర్మనులు ఒప్పుకొనుట

బర్లిను, సెప్టెంబరు 29:—

స్టాలిన్గ్రాడుపై పత్తిడి తగ్గించుటకుగాను స్టాలిన్గ్రాడుకు ఉత్తరమునను దక్షిణమునను రషియనులు తిరుగుదాడులు ప్రారంభించినట్లు జర్మను సైనికాధికారులొప్పుకొనిరి. "నేల సరిగా లేదు. వాతావరణస్థితి ప్రతికూలముగానున్నది. చాలా దూరమునుండి మాకు సప్లయిలు రావలసియున్నవి కనుక అనేక ఆటంకములు గలవు. క్రొత్తరషియను సేనలు తూర్పునుండి వాల్గామీదుగా నగరమునకు విశేషంగా వచ్చుచున్నవి"- చెప్పినంత త్వరలో నగరమును పట్టుకొనలేకపోవుటకు వారు ఈ మొదలగు కారణములు తెలుపుచున్నారు.

స్టాలినుగ్రాడుకు దక్షిణమున రషియను తిరుగుదాడి

స్టాకహోం, సెప్టెంబరు 29:—

స్టాలినుగ్రాడుకు దక్షిణమున రషియనులు యుద్ధమునకు బయలుదేరదీసినట్లు జర్మనీనుండి వచ్చిన వార్తలలో కలదు. కాని ఉత్తరమున విజృంభించిన రషియను సేనకన్న ఈ సేన తక్కువ. ఈ సేన ఇటీవల వాల్గానది మీదుగా తెప్పింపబడినది. ఇచ్చట యుద్ధము మమ్మరమగుచో, నగరములో పోరుచున్న జర్మను సేన కొంత ఇచ్చటికి రాపలసియుండును. అప్పుడు నగరముపై జర్మనుల పత్తిడి కొంతవరకు తగ్గవచ్చును.

విమానములమీద రషియనుసేనలు చేర్పబడుట

మాస్కో, సెప్టెంబరు 29:—

విమానములమీద రషియనులు కొంత సేనను స్టాలిన్‌గ్రాడు ప్రాంతమునకు తెచ్చుచున్నారు. రషియనులు తగినబలమునిచ్చుటకి తెచ్చి మరికొంతకాలము పట్టుదలతో నిలువబడగలిగినయెడల జర్మనులకు నిరాశ పుట్టుట నిశ్చయము. "స్టాలిన్గ్రాడు లేక పోయినను ఫరవాలేదు. ఇంకను ఎక్కువ మంది సైనికులను బలియియ్యజాలము." అను మనోభావము వారిలో జనించును. కాని స్థితిగతులు పాకమునకు వచ్చులోగా జర్మనులు స్టాలిన్గ్రాడు సంపాదనార్థము ఇప్పటికన్న బహుళీమును భీకరమునుసైనప్రయత్నములు చేసితీరుదురు.

నగరమున కుత్తరమున 200 టాంకులను చెల్లాచెదరు చేసినట్లు రషియను ప్రకటన తెలుపుచున్నది.

వాల్గానదిమీద ఫిరంగిగుండ్లు

వాల్గానదిమీదుగా రషియను సైనికులను బోట్లను ఎక్కించుకొనివచ్చు బోట్లు సముదాయముపై కొండలమీద నున్న శత్రుఫిరంగులు గుండ్లు ప్రేల్చెను. రషియనుబోట్లష్టసహాయముగా నున్న ఫిరంగినావ లందుకు తగిన జవాబు చెప్పెను. రషియను ఫిరంగి గుండ్లమరునన ఒక రషియనుసేన రుమేనియను సైనికదళమును తుడిచిపెట్టెను.

ఇతర రంగములు

మాస్కో, సెప్టెంబరు 29:—

కాకసస్‌రంగంలో కాకసస్‌తూర్పు భాగమున మజ్దాక్ ప్రదేశములో టాంకుల సహాయముగల శత్రుదాడులు మరలింపబడినవి. కాకసస్ పడమటిభాగమున నవరాసిస్కుకు దక్షిణమున రషియనుసేనలు శత్రుసేనలలో దూరెను. కొన్నిస్థలములు పట్టుపడెను.

మాస్కోరంగంలో రెజెవు ప్రాంతమున రషియను టాంకుదళములు కాల్బలములు తమపైన రక్షణగా విమానబల మెసగుచుండగా బయలుదేరి మొదట దూరమునుండి శత్రువుపై ఫిరంగిగుండ్లు 2 గంటలసేపు విడువకుండ ప్రేల్చి, త్వరత్వరగా ముందుకు సాగి 20 స్థలములను ఆక్రమించుకొనినవి. కడచిన 11 నెలలనుండి శత్రువు స్థిరపడియున్న కోటలపంక్తులపై ఇవి దండెత్తెను. షూడ్నీన్‌గారి జర్మనుసేన యిచ్చటనున్నది. రషియనులను ముందుకు పోకుండ శత్రువు అడ్డగలుగుటలేదు. ఒక కొండను రషియను లు సంపాదించుటకుగాను 800 మంది సైనికులను సైనికాధికారులను సంహరించిరి.

రషియాలో జర్మను సేనానుల మార్పు?

లండను, సెప్టెంబరు 29:—

దక్షిణరషియాలో అనగా కాకసస్ స్టాలిన్గ్రాడు రంగములలో జర్మను సర్వసేనానిగా వాన్‌బాక్‌గారి బదులు వాన్ లిస్టుగారు పనిచేయుచున్నట్లు వదంతులు ప్రబలియున్నవని విచీలేడియో తెలిపెను.

న్యూయార్కు, సెప్టెంబరు 29:—

ఉత్తరరషియాలో జర్మను సర్వసేనానిగా వాన్‌లీబ్‌గారి స్థానమున వాన్‌క్యూహ్లరుగారు నియమింపబడినట్లును వారీ క్రొత్తపదవిని స్వీకరించినట్లును స్వీడెను నుండి వార్తవచ్చెను.

జర్మనులకు రషియనులకు పోటీ

లండను, సెప్టెంబరు 30:—

డాన్ నదిమీదుగా జర్మను సప్లయిలు రాకుండ ముందుగా రషియనులు ఆటంకపరతురా, లేక వాల్గానదిమీదుగా రషియను సప్లయిలు రాకుండ జర్మనులే ముందుగా అడ్డుపడగలుగుదురా? ఇదే ఇప్పుడు కాలాముఖ్యమైన ప్రశ్న.

మడగాస్కరుయుద్ధము

(*)

సమాప్తము కావచ్చినది

చర్చిలుప్రధాని ప్రకటన

లండను, సెప్టెంబరు 29:—

బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు పార్లమెంటు కామన్సుసభలో ఇట్లు చెప్పిరి:—

"మడగాస్కరు దక్షిణభాగంలో మిగిలియున్న చేరసటులియారు బ్రిటిషువశమైనది.

మడగాస్కరు ముఖ్యపట్టణమగు ఆంటనరివోకు దక్షిణమునన్న కొలదిఫ్రెంచిసేనతో యుద్ధము జరుగుచున్నది.

బ్రిటిషువారికి మడగాస్కరులో ఏర్పడిన ప్రతిఘటనము నామమాత్రమే.

మడగాస్కరులో ప్రప్రథమమున బ్రిటిషు యుద్ధనావలు సరియైన సమయమున అతి త్వరగా బ్రిటిషుపక్షసేనలను దింపెను. బ్రిటిషువారు మజుంగాను పట్టుకొని అచ్చటికి 300 మైళ్ల దక్షిణమునన్న ఆంటనరివో వంకకు పురోగమనము సాగించిరి. కాని ఈ మార్గమున బెట్సిబోకానదిపై నున్న 1600 అడుగుల పొడుగుగల వంతెనను బాటపలసి యుండెను. ఆ వంతెనను ఫ్రెంచివారు నాశనము చేసిరి. అట్లు జరిగినను, బ్రిటిషుసేన ఆ నది ఒడ్డుకు దాటెను. తూర్పుతీరాన టంటేవారెవు పట్టణము కొంత బింకము చూపి చివరకు లొంగిపోయెను. టాంటేవేకు ఆంటనరివోకు మధ్యనున్న బ్రేక్‌నెల్లిని పట్టుకొని 19 వ తేది ఆంటనరివోను కూడ మన సేనలు ఆక్రమించెను. మజుంగానుండి బయలుదేరిన బ్రిటిషుసేన కూడ ఆంటనరివోను చేరుకొనెను."

సైనిక అమెరికానావలు ముంచబడలేదు

జర్మని అసత్యప్రకటన ఖండన

వాషింగటను, సెప్టెంబరు 29:—

మూడు అమెరికను రవాణానావలు ముంచబడెనని జర్మనులు ప్రకటించిరి. కాని, అమెరికా నౌకాశాఖవారు ఆ విషయం నిజమో అబద్ధమో చెప్పము అని జవాబు చెప్పిరి. అటువంటి శత్రువార్తలను విమర్శించుట మా పద్ధతికాదన్నారు.

లండను, సెప్టెంబరు 29:—

అమెరికను సేనలుగల నావలు ఒక కాన్వాయిలో వచ్చుచుండగా అట్లాంటిక్కు సముద్రంలో ముంచితి మని జర్మనులు ప్రకటించిరి. కాని, యిది శుద్ధ అబద్ధ మని బ్రిటిష్ ప్రభుత్వాధికారులు ప్రకటించిరి.

దండయాత్రకు బ్రిటనుసిద్ధమగుచున్నది

(॥)

ఫ్రాన్సుకు మరల బ్రిటిషురేడియో హెచ్చరిక

లండను, సెప్టెంబరు 29:—

ఫ్రెంచిప్రజలను రేడియోద్వారా గొప్ప బ్రిటిషు సైనికాధికారి యిట్లు హెచ్చరించెను:—

"బ్రిటిషుసేనలును ఇతర మిత్రమండలి దేశముల సేనలును ఫ్రాన్సుకోస్తాలో దిగు సమయము ఇదివరకుకన్న ఇప్పుడు సమీపగతమైనదని ఫ్రెంచిప్రజలు గ్రహించవలెను. ఫ్రెంచివారికి సంబంధించిన సముద్రభాగములలో మా నౌకాదళము పనిచేయవలసియుండును. గొప్ప దండయాత్రకు బ్రిటను సన్నాహములు చేయుచున్నది."

అమెరికను కార్మికుల తీర్మానం

మిల్వాకీ, సెప్టెంబరు 29:—

యూరోపు పశ్చిమ భాగములోనున్న ఫ్రాన్సు మొదలగు దేశములపై మిత్రమండలి దండెత్తి వంటనే జర్మనీకి రెండవరంగం కల్పించవలెనని అమెరికను కార్మిక సంస్థయగు కాంగ్రెసు ఆఫ్ ఇండస్ట్రియల్ ఆర్గనిజేషన్సు తీర్మానించెను.

రెండోరంగం

అమెరికను పత్రికల అభిప్రాయము

న్యూయార్కు, సెప్టెంబరు 29:—

రెండవరంగం వెంటనే ప్రారంభించు విషయమున సైనికాధికారులను ప్రజలు పత్తిడి చేయవలెనని విల్కీగారిచ్చిన సలహాను న్యూయార్కు టైమ్సు పత్రిక నిరసించెను. త్వరపడి యూరపులో మాకి రెబ్బలిని మెనుకకు మళ్లుటవల్ల రషియాకు నష్టమే గాని లాభముకలుగదని హెచ్చరించెను. చాలా అమెరికను పత్రికలు ఈధోరణిలోనే వ్రాసినవి. చికాగోసన్ మొదలగు కొలది పత్రికలు మాత్రము విల్కీగారి త్వరను సమర్థించెను.

సాముదాయిక జరిమానాలు

తెనాలిపట్నంమీద 2లక్షలు

ఇతర గ్రామాలమీద 27 వేల 5 వందలు

చెన్నపట్నం, సెప్టెంబరు 30:—

మద్రాసు ప్రభుత్వం వారు నేడు తెనాలిపట్నం (మ్యునిసిపలు ఏరియా)మీద రెండులక్షలు సాముదాయిక జరిమానా విధించుమ ఉత్తరువు జేసిరి.

ఇంకను కొన్ని గ్రామములమీద యీ క్రిందివిధముగా విధింపబడెను.

దుగ్గిరాల 20 వేలు. మంచికలపూడి 15 వందలు. పెనుమూడి 15 వందలు. కంకరంగాజు కండ్రిక 15 వందలు. చెరుకుపల్లి 10 వందలు. రాంభట్లపాలెం 10 వందలు. కౌపూరు 10 వందలు. మొత్తం ఈగ్రామాలమీద 27 వేల 5 వందలు విధింపబడినది.

కెయిరో, సెప్టెంబరు 29:—

బెంగాజీ, టోబ్రూకు, సిద్దీహనీషులేవుల పై మిత్రమండలి విమానాలు బాడింపబడెను. జర్మను హెంకెలు విమానం ఒకటి పైలు నది డెల్టావద్ద పడగొట్టబడెను. ఒక జర్మను బాంబువిమానంకూడా పడగొట్టబడెను. మన్నూ విమానాలు రెండు తిరిగిరాలేదు.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

ఉచితము

"పెరల్ బ్యూటీ"

ప్రపంచములో 8 వ వింత

అనవసరమైన వెంట్రుకలను శాశ్వతముగా పోగొట్టుకొనుటకు మాసిదలైన మందు "పెరల్ బ్యూటీ" వాడండి. అది పని చేయనిచో ఖరీదు వాపసు. పెరల్ బ్యూటీ కొన్న ప్రతివారికి రు 1/8/- విలువగల, న్యూగోల్డు ఫ్యాన్సీగాజులు ఒకజత పంపబడును. వెల బుడ్డి 1-టికి రు 2/- మూడు బుడ్లు రు 5/- పోస్టేజి ఉచితము.

BRAHMAPUTRA AUSHADHALAYA, Halka No. 34, Lahore. (A. P. M.)

ఆర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు:

1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వామేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ సం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

జ్వరము వచ్చునప్పుడు, తేర్పడ జెందు కాలమునందు తీసుకొనదగు ఆహారము

జ్వరముచే బాధపడువారిని పరీక్షింపగా కొన్నివిషయములు కనిపెట్టబడినవి. శరీరవ్యవస్థ హెచ్చుట, భరించనంతటి తలనొప్పి, ఎక్కువవేడిమి, నెంటనే వణకునంతటి చలి ఇవన్నియు కలగుటకుకారణము జ్వరవిషము నరములలో, స్నాయువులలో ప్రవహించుటచేత. ఈవిషము సకలావయవములను నీరసముగాతేసి రోగిని శక్తివిహీనునిగా జేయును. రోగియొక్క కడుపు నిర్బలమైనందున ఘన ఆహారము సహించదు. స్నాయువులకు ఏలాగు శక్తి కలుగజేయవలయునో తెలుసుకొనుట కష్టము. ఆస్పత్రులలో రోగులకు హార్లిక్సును ఇచ్చి దాని అద్భుత ఫలితమును చూపట్టినారు. ఇది వందకువంద ఫష్టి నిచ్చునదిగాను నిర్బలమైన జీర్ణకోశముతోను సులభముగా జీర్ణమగును. శక్తిని తిరిగి చేకూర్చి స్నాయువులకు బలము కలుగజేయును. ఇందుకుగాను సాధారణముగా అన్ని ఆస్పత్రులలోను దీనినే జ్వరబాధితులకు ఇచ్చు ఏర్పాటు చేసినారు.

కోల్పోయిన శక్తి చైతన్యములను చేకూర్చును

పునరారోగ్యము

జమ్మిపెంకట రమణయ్యగారి

లివర్ క్యూర్

లివర్ & స్లీన్ వ్యాధుల చికిత్సలో అలస్యం కీయుటగాని, అలక్ష్యము చేయుటగాని, హానికరము. వ్యాధియొక్క మొదటి చిహ్నములు కన్పించగానే వెంటనే 36సం॥లుగా ప్రఖ్యాతి పొందిన అమోఘ ఔషధమును ఉపయోగింపుడు. ప్రతి మందుల షాపులోను దొరుకును; కొనియాదినవ విలాసమునకు వ్రాయుడు.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు, బ్రాడీస్ రోడ్, మైలాపూరు, మద్రాసు.
కు:- బొంబాయి, కలకత్తా, లక్నో, పూరు, తిరుచునాపల్లి, విజయనగరము కూడ ఆఫీసులు గలవు.

బందరులో ఈనెల 26 వ తేదిన మరణించిన శ్రీ బచ్చు జగన్నాథదాసు గారి జ్యేష్ఠపుత్రిక శ్రీమతి లక్ష్మి నరసమ్మగారు.

విశాఖపట్నం జిల్లాబోర్డు

స్పెషలు ఆఫీసరు నియామకం

మద్రాసు, సెప్టెంబరు 30:— విశాఖపట్నం జిల్లాబోర్డుకు రాయబ్రగొట్టుముక్కల జగన్నాథరాజుగారిని స్పెషలు ఆఫీసరుగా నియమించుచు ప్రభుత్వమువారు ఉత్తరువు జేసిరి. వీరికి నెలకు 500/-రూ॥లు జీతం.

నెలకు రూ 500 లు

సంపాదించుకోండి.

మా బ్రేజిల్ న్యూగోల్డు, దాని ఆభరణముల ఏజన్సీకి వ్రాసుకోండి. నెలకు రు. 500 గణించవచ్చును. ఈబంగారం కాంతి, వర్ణం, మాసిపోదు. గీటురాతిపై పరంబంగారంవలె గీటుపడుతుంది. అసలు బంగారంతో కలుస్తుంది. దానివర్ణం చాలాకాలంవర్షకు వుంటుంది. ఒక జత చెవిపోగులు, 2 జతల గాజులు, 2 గ్రొత్తరకపు ఉంగరాలు, 6 తులాల బ్రేజిల్ న్యూగోల్డు శాంపిలుగా పంపబడును. పూర్తి క్యాటలాగు ఏజన్సీ వరతులు ఉచితము.

FANCY NEW GOLD WORKS,
Halka No. 34, Lahore. (A. P. M.)

A

JOB

WITH A

FUTURE

GOOD PAY & QUICK PROMOTION IN THE ROYAL INDIAN NAVY

There are good jobs waiting for qualified men in the following trades:

MECHANICAL ENGINEERING

RADIO ENGINEERING

ELECTRICAL ENGINEERING

JOINERY & SHIP CONSTRUCTION

Applicants should be between 18 and 30 years of age, of matriculation standard and either possess a Diploma or Certificate from a Technical Institute or College—or have served four years as an apprentice in an engineering firm or dockyard.

★

Apply to the nearest TECHNICAL RECRUITING OFFICE or write to: A. G. 26b RECRUITING DIRECTORATE, ADJUTANT GENERAL'S BRANCH, GENERAL HEADQUARTERS, NEW DELHI.

T. 2051—Size 10"x2 cols. 1942

స్టేటుకౌన్సిలులో చర్చ

(1-వ పేజీ తరువాయి)

జరిగినట్టు తెలిస్తే అదేవిధంగా అనేక చోట్ల జరగటం సంభవిస్తుంది. ఈ అల్లరులు అంటువ్యాధి లాంటివి. నామట్టుకు వాకు ఎక్కువ వార్తలను ప్రచురించటం యిష్టమే. కాని, సైనికాధికారులు ఇందుకు అంగీకరించలేదు. పిమ్మట వారితో చర్చించగా, వారి అభిప్రాయమే సమంజసమని తేలింది. ప్రయాణవార్తాసౌకర్యాలకు భంగం కలిగినట్లు తెలియటం శత్రువుకు చాలా లాభకరం. జరిగిన అల్లరులలో విశేషభాగం ఇలాంటి విధ్వంసకచర్యలే. జపానువారొక్కరేనా మనకు శత్రువులు? ఇండియాలో మరొకశత్రువు లేడా? బయట నున్న శత్రువుకువలెనే దేశంలోవుండే శత్రువుకుకూడా వార్తలు తెలుపకుండావుండటం ప్రభుత్వంయొక్క విధీ, హక్కు కాదా? కాబట్టి, ఈ రెండు ప్రయోజనాలకోసం వార్తలపైన కొన్ని నిషేధాలు అమలు జరపటం అవసరమైంది.

ఆగస్టు 8 తేది ఉత్తరవు

కేంద్రప్రభుత్వంవారు ఆగస్టు 8 తేదిని డిఫెన్సరూల్సుక్రింద ఒక్క ఉత్తరువు మాత్రం చేశారు. ప్రచురణవిషయంలో ఈ వుత్తరువులో ఏలాటి నిబంధనగాని కావింపబడలేదు. ప్రచురించబడినవార్తలన్నీ నమ్మదగిన, సంశయింపనగని తావులనుంచి వచ్చేటటు మాత్రమే యీ ఉత్తరువు వుద్దేశింపబడినది. న్యూస్ ఏజన్సీలవారు తాము పంపే వార్తలను ప్రెస్ అడ్వయిజరు పరిశీలనకు పంపటానికి తామే అంగీకరించారు. పత్రికా విలేఖరులు కూడా అదేవిధంగా అంగీకరిస్తారని ప్రభుత్వంవారు ఆశించారు. కాని, పత్రికా విలేఖరులపైన ప్రభుత్వంవారికి చట్టనిబద్ధమైన అధికారమేమీ లేదాయె. విలేఖరులు పంపే వార్తలలో ఆక్షేపణకరమైన విషయం వుంటే ప్రభుత్వంవారు ఆ విలేఖరియొక్క రిజిస్ట్రేషను రద్దు చెయ్యవచ్చునిజమే. ఇదికూడా, సెన్సార్షిప్పుకు ప్రత్యామ్నాయమే అన్నవాదంలో సత్యత్వం లేకపోలేదు. ఐనప్పటికీ, ఆగస్టు 8 తేది ఉత్తరువు ప్రత్యక్షంగా సంపాదకునిమీదగానీ, విలేఖరిమీదగానీ ఏవిధమైన సెన్సారుషిప్పున్నూ విధించియుండ లేదు. సంపాదకులకూ, విలేఖరులకూ నిర్ణయాధికారం యివ్వబడేవున్నది. ఈ ఉత్తరువుకు లోబడి, అల్లరులను గురించి విశేషంగా వార్తలను ప్రచురించిన సంపాదకులు, విలేఖరులు అనేకులున్నారు. ప్రజాక్షేమానికి భంగకరమని తలంచబడినట్టి వార్తలు తప్ప, తక్కిన వార్తలు యావత్తూ ప్రచురించబడేవున్నవి. బెనారస్ హిందూ యూనివర్శిటీకి సంబంధించినవార్త విషయమై, అది జరిగినవెంటనే ప్రచురించటం యుక్తమైనపని కాదనే నా అభిప్రాయం. ఐనా, సెప్టెంబరు 15 తేది హిందూపత్రిక ప్రకటించింది.

గాంధీగారి ఉపన్యాసం

అ. భా. కాం. సంఘసభలో గాంధీగారి వుపన్యాసానికి అల్లరులు వార్తలను గురించినపై వుత్తరువు వర్తించదు. న్యూస్ ఏజన్సీలవారు ఆ వుపన్యాసాన్ని ప్రెస్ అడ్వయిజరులకు చూపించివుండాలి. బహుశా, న్యూస్ ఎజన్సీలవారే (ఈ విషయాన్ని గురించి నాకు గట్టిగా తెలియదు) ఈ వుపన్యాసాన్ని పూర్తిగా పత్రికలకు పంపకూడదని నిశ్చయించుకొని వుండవచ్చు.

సంపాదకీయులకు ఉత్తరువు వర్తించదు

మరిన్నీ, ఈ వుత్తరువు కేవలం వార్తలకు సంబంధించినదేగాని, సంపాదకీయాభిప్రాయాలకు వర్తించదు. ప్రధానమైన ఆ విషయంలో నిర్ణయాధికారం పూర్తిగా పత్రికా సంపాదకులకే వదలివేయబడింది. రాజకీయాభిప్రాయాలపైన ఏవిధమైన ఆంక్షగాని లేదని ఇన్‌ఫర్‌మేషన్ శాఖాధ్యక్షులు సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు స్పష్టంగా చెప్పేవున్నారు. అసలు సంగతేమంటే, ఇండియాలో కొన్నిపత్రికలు—చాలా కొద్దిభాగంమాత్రమే—ఏమైనాసరే, ఈ వుద్యమాన్ని ప్రోత్సహించటానికి నిశ్చయించినవి. నాయకులు అరెస్టు అయినట్లయితే, అటుతర్వాత ప్రజలకర్తవ్యమేమో తెలుసుకోటానికి ఘలానా, ఘలానా పత్రికల సలహాలను అనుసరించ వలసిందంటూ సంయుక్తరాష్ట్రంలో ఆగస్టు నెలారంభంలో ఒక కాంగ్రెసు ప్రకటన వెలువడింది. ఆ ప్రకటన మావద్ద వున్నది. అనగా, ఈ వుద్యమాన్ని బలపరిచేందుకు కొన్ని పత్రికలు ప్రత్యేకంగా కాంగ్రెసు తరఫున ఏర్పడివున్నవన్నమాట. అట్టి పత్రికలు ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టి వొత్తిడి కలుగజేయవలెనే నిశ్చయోద్దేశంతో పత్రికా నిర్బంధాలనే సాకొక్కటి పైకి కల్పించుకొని తమ పత్రికలు ప్రచురణను మానివేయటానికి నిశ్చయించినవి. ప్రభుత్వంవారిపైన వొత్తిడి కలుగజేసే వారి ప్రయత్నం విఫలమైనందుకు సంతోషిస్తున్నాను.

ఆగిపోయిన పత్రికలు

పస్తుతం ఇండియాలో వుండే వేలకొలది వార్తా పత్రికలలో ఒక్క యాభై మాత్రం ఈవిధంగా ప్రకటనను మానివేసినట్లు తెలుస్తుంది. ఈ పత్రికలు మానటంవల్ల కలిగిన మార్పేమీ అంతగా లేదు. ఒక్క ఫలితం మాత్రం కలిగింది—ఈపత్రికలవల్ల జీవించే వారికి అనేకులకు జీవనాధారం పోయింది.

ఈపద్ధతినిసంపాదకులేఅంగీకరించారు

ఢిల్లీలో సంపాదకుల సమావేశం జరిగినప్పుడు, తమ బాధ్యతమీద, తమ యిష్టం వచ్చిన దానిని ప్రచురించటానికి వీలులేని పక్షంలో ఏ వార్తలు ప్రచురణార్హమైనవో ప్రభుత్వంవారే నిర్ణయించటం మంచిదని సంపాదకులే యీ పద్ధతికి అంగీకరించారు. ప్రచురించేముందుగానే అధికారులు వార్తలను పరిశీలించే పద్ధతికి స్వయంగా నే నెప్పుడూ యిష్టపడలేదు. కాని యిలా చేయవలసిందని ప్రభుత్వంవారిని అడిగినందున ప్రభుత్వంవారు యిందుకు అంగీకరించారు. చీఫ్‌కమిషనరుల రాష్ట్రాలకు వర్తించిన ఈపద్ధతినే తక్కిన రాష్ట్రాలకు కూడా ఘార్సు చేశారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పద్ధతిని ఆమోదించినవి. ఈ రాష్ట్రాలలో భారత ప్రభుత్వంవారు తాము ఆకిలో జారీచేసిన ఉత్తరువును రద్దుచేశారు. మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై ఆలోచిస్తూవున్నవి. ఢిల్లీ విషయంలో కొత్తపద్ధతి ఇంకా పూర్తిగా అమలులోకి రాలేదు నిజమే. కాని, అందుకు ప్రభుత్వంవారు బాధ్యులుకారు.

చర్చవివరాలు రాష్ట్రప్రభుత్వాలకు తెలిసెదము

ఈ తీర్మానాన్ని ఆమోదింపలేక పోయినప్పటికీ, మా వైఖరిలో జేసబుబు ఏమీ లేదని సభవారికి తెలియచెప్పా ననుకుంటా. ఈ నిబంధనలు చాలాభాగం రాష్ట్ర ప్రభుత్వాలు చేసినవి కాబట్టి, రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించకుండా మేము వాటిని రద్దుచెయ్యలేము. ఇది మొదటికారణం. నిర్బంధాలన్నిటినీ రద్దుచేసినట్టయితే కొన్ని పత్రికలు వెంటనే ఆ అవకాశం పుచ్చుకొని శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రోత్సహించక తప్పవు. ఇది రెండవ కారణం. ఇదివరకెన్నడూ వుదయించని అసాధారణ పరిస్థితులు వుదయించటంచేత, కేవలం ఈసమయానికిగానే ఈ నిర్బంధాలు, ఈ నిషేధాలు అమలు జరుపబడుతున్నవి. ఈపరిస్థితి తొలగిపోయినవెంటనే వీటిని రద్దుచేయటానికి మాకంటె ఎక్కువ సంతసించేవారెందరు. ఈ చర్చను యావత్తూ రాష్ట్రప్రభుత్వాలకు పంపి, నిబంధనలలో సవరించటానికి వీలైనవేమైనా వున్నవేమో ఆలోచించవలసిందని సూచించటానికి ఘంనీగుడనే. అంతకుమించి మరేమీ చెయ్యలేను. మాతోసహకారంచేసే పత్రికలకు తిరిగి పసారము చెయ్యటానికి మేము సర్వదా సంసిద్ధులమే; ఈ విప్లవోద్యమాన్ని ప్రోత్సహించవలసిన వారిని అణచటానికి కూడా మేము సమర్థులమే.

'నాన్ కో ఆపరేషను'

'నాన్-కో-ఆపరేషన్' అనే మాట అన్నింటికంటె ఇండియాకు ఎక్కువ హానికలుగజేసింది. ఆ పదాన్ని లేకుండా చెస్తే భారత సమస్య అనేదే లేకుండా పోవుండి.

పిమ్మట తీర్మానము వోటుకు పెట్టబడెను. 28 ప్రతికూలురు, 9 మంది అనుకూలురు.

కోస్తా గ్రామస్థులకు పోలీసులకు ఘర్షణ

తుపాకీలు ప్రేల్చబడుట - ఒక స్త్రీ మరణం

మచిలీపట్టణం, సెప్టెంబర్ 30:— తిరువణ్ణూరుపట్టణం పెట్టికుప్పం వద్ద సముద్రతీరంలో కాపలాయుండు మిలిటరీ వారికిన్ని గ్రామస్థులకు తగవువచ్చి కొట్లాటలో 28 వ తేదీ ఉదయం తుపాకులు కాల్పుటచే ఒక స్త్రీ చనిపోయి, నల్గురు గాయపడిరి.

గత మూడురోజులనుండి వారు వీరుతగవులాడుకొనుచుండిరి. 27 రాత్రి గ్రామస్థులొక సిపాయిని కొట్టినందున, పోలీసువారు వారికి సహాయంరాగా, గ్రామస్థులు వారిని గూడ ఎదిరించినందున తుపాకులు కాల్చవలసివచ్చిందని తెలియుచున్నది. గ్రామస్థులు రాళ్లు రువ్వుటచేత యిద్దరు పోలీసు జమానులు గాయపడిరి.

కాకినాడ

సెప్టెంబరు 28:—గతవారములో అరెస్టు చేయబడిన లేబరు నాయకుడు శ్రీ చివుకుల సుబ్రహ్మణ్యంగారిని స్థానిక సబుజైలులో రిమాండులో నుంచిరి.

శ్రీ సి. వి. కె. రావు, పి. యస్. శర్మ గార్లపై తేబడిక పికెటింగుకేసు 30 వ తేదీని తిరిగి సబుడివిజనలు మేజస్ట్రేటుగారియెదుట విచారణ సాగును.

నంద్యాల తాలూకాలో అరెస్టులు - శిక్షలు

చేబ్రోలు దోపిడికేసులో శిక్షలు

ఆంధ్రదేశ పరిస్థితి

(మా విలేఖరుల పద్దనుండి)

సెప్టెంబరు 27:— ఈ పురమున ఒక వుత్సవములో ఆక్షేపణకరమగు నినాదముల గావించిరను ఆరోపణపైని అరెస్టుగావింపబడియుండిన శ్రీయుతులు పులిపాక గురునాథశర్మ, కే. వంకటసుబ్బయ్య, పి. సుబ్బరత్నంగార్లను ఇండియా రక్షణచట్టముక్రింద స్థానిక జాయింటు మేజస్ట్రేటుగారగు శ్రీ యస్. సుబ్రహ్మణ్యం ఐ. సి. యస్. గారు విచారించి, శ్రీయుత గురునాథశర్మగారికి 15 మాసముల కఠినశిక్షయున్ను (సి. క్లాసు) శ్రీయుతులు కే. వంకటసుబ్బయ్య, పి. సుబ్బరత్నంగార్లకు చెరి తొమ్మిదిమాసముల కఠినశిక్షయు (సి. క్లాసు) విధించిరి.

శ్రీయుత ముల్లా మహబూబ్ సాహెబు (తొగర్చేడు గ్రామవాస్తవ్యుడు)గారికి ఇండియా రక్షణచట్టముక్రింద ఒక సంవత్సరము కఠినశిక్ష విధింపబడెను.

వైశ్యసంఘం కార్యాలయం సోదా

ఇచటి వైశ్య యువజనసంఘ కార్యాలయమును స్థానిక పోలీసువారు బుధవారం సాయింత్రమున సోదాగావించిరి. ఆక్షేపణకరమగు నెవ్వియును లభింపలేదని తెలియుచున్నది.

చేబ్రోలు దోపిడికేసులో శిక్షలు

తెనాలితాలూకా, చేబ్రోలుగ్రామంలో మూలమాడిగలు చిల్లరరుకాణములలో ప్రవేశించి బియ్యం, పప్పు, మిరపకాయలు, ధాన్యం, చింతపండు వగైరా ఆహారపదార్థములు దోపిడి చేసినారని తెనాలితాలూకా పోలీసువారు యిరువదిమందిపై తెనాలి సబుమేజస్ట్రేటుగారివద్ద కేసును దాఖలుచేశారి. మేజస్ట్రేటుగారు విచారించి పైవారందరికి ఒక్కొక్కరికి 5 మాసములచొప్పున కఠినశిక్ష విధించిరి.

వెలుగోడులో అరెస్టులు - సోదాలు

నంద్యాల, సెప్టెంబరు 27:— వెలుగోడు గ్రామమునందు కొన్ని ఆక్షేపణకరపత్రముల పంచిరను ఆరోపణపైని కమ్యూనిస్టున్ను కర్నూలుజిల్లా రైతుసంఘ కార్యదర్శియునగు శ్రీయుత సుర్రం వెంకటరెడ్డిగారిని పోలీసువారు వెలుగోడుగ్రామమున ఇండియారక్షణ చట్టంక్రింద అరెస్టుజేసి, ఆత్మకూరు సబ్ జైలులో రిమాండు నందుంచిరి. శ్రీ చిత్తారి పిచ్చయ్య అను దాదాపు 10 సంవత్సరముల విద్యార్థిని గూడా ఆ సందర్భమున అరెస్టుజేసి, రెండు రోజుల అనంతరము వదలివేసిరి.

వెలుగోడు గ్రామమున శ్రీయుతులు సుర్రం వెంకటరెడ్డి, అమరావతి సుదర్శనవర్మ, చిత్తారి ఎంగన్నగార్ల గృహములు సోదా జేయబడెను గాని ఆక్షేపణకరమగున వెవ్వియునుదొరకలేదని తెలియవచ్చుచున్నది.

కోటపోలూరు ఉప్పుకొటారులపై దాడి

నెల్లూరు, సెప్టెంబరు 29:— సూళూరుపేటసమీపమున కోటపోలూరు ఉప్పుకొటారులపై జరిగినదాడి సందర్భమున పోలీసువారు ఆ ప్రదేశమునకు వెళ్లి దాదాపు 40 ఇండ్లనుండి, కొటారులనుండి తీసికొనిరాబడిన ఉప్పును స్వాధీనపరచుకొనిరి. ఈ దాడిలో దాదాపు 300 మంది గ్రామస్థులు పాల్గొనిరని తెలియుచున్నది.

రాజీనామ

వెలుగోడు గ్రామపంచాయితీ బోర్డు వుపాధ్యక్షులను శ్రీయుత ముదంబి మన్నారాచార్యులుగారు, ప్రభుత్వమువారి ప్రస్తుత నిర్బంధవిధానమునకు అసమ్మతిని తెల్పుతూ తమ పదవికి రాజీనామా యొసంగియున్నారు.

రాయదుర్గు తాలూకా పోలీసు స్టేషను దోపిడి కేసు

ముగ్గురు ముద్దాయిలకు శిక్షలు

బళ్లారి, సెప్టెంబరు 29:— రాయదుర్గుతాలూకా కేళట్లలో పోలీసు స్టేషను ఆస్తిపాలైనదను సెప్టెంబరు 14 వ తేదీని ఒక దొంగతాళముచేతో తెరచి రెండు తుపాకులను యితరసొత్తును దొంగిలించిన నేరమునకై అరెస్టు చేయబడిన శ్రీయం. వీరయ్య (వర్తకుడు), శ్రీ కే. తిప్పస్వామి (వర్తకుడు), శ్రీ ఏ. నారాయణ (రైతు) అనువారిపై తేబడికేసులో సబుడివిజనలు మేజస్ట్రేటు నిన్నటిరోజున యీ ముద్దాయిలు ముగ్గురికి చెరో రెండేండ్ల కఠినశిక్ష 100 రూపాయల జరిమానా, ప్రత్యామ్నాయంగా మరి 1½ నెల శిక్షను శేషరక్షణ నిబంధన 35 (4) క్రింద విధించెను.

కావలెను

నెలకు రు 100 లు మొదలు రు 300 లు వరకు సంపాదించుకోదలచిన స్త్రీలకు పురుషులకు మంచి సమయం. పెట్టుబడిలేదు. స్వగ్రామములోనే తీరికసమయంలో పనిచేయవచ్చు. పూర్తి వివరాలకోసం వ్రాసి తెలిసికొండి. 2 (2-85)

లండన్ కమర్షియల్ కంపెనీ,
పో. బా. 165 (A. D. M) లాహోరు (ఇండియా.)

LONDON COMMERCIAL CO.,
Post Box No. 165 (A. D. M.) Lahore. (India)

మేలయిన రకము



దేశీయమయినది ప్రపంచములో శ్రేష్ఠమైన దానితో తులతూగును

సరిక్రొత్త డిజైను: బలిష్ఠమయిన ఉక్కు: ఆసాంతము హెచ్చుతగ్గులు లేకుండా తయారుచేయబడినది. అమోఘముగా పూర్తి చేయబడినది.

"హిండ్" మీకు కొద్దిశ్రమతో అత్యధికమైనవేగముగా పోవును. ఎంత అందముగా నుండునో అంత దృఢముగా నుండును.

హిండ్ సైకిల్సు లిమిటెడ్.
250, వర్లి, బొంబాయి.

మేనేజింగు ఏజంట్లు:—బిర్లా బ్రదర్సు లిమిటెడ్.
లోకల్ ఏజంట్లు:—చిమన్‌లాల్ దేశాయ్ అండ్ కో,
సుంకురామచెట్టివీధి, మద్రాసు.

గనోక్వెల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును.

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

youthful ENERGY



SUKRA PRODUCES POWER

శుక్ర సంజీవని

జీవితంలో సుఖానికి, విజయానికి సాధకమైనది ధాతుపుష్టి. శరీరమునకో దార్ఢ్యములకు అదే మూలకందము. నిగ్రహశక్తి లేక అవివేకంతో దురభ్యాసాలకు అలవాటుపడి యౌవనము గృహస్థాశ్రమజీవితంలోని ఆనందాన్ని పొందలేక దీనులై వున్నారు? దేహంలోని నరాలు, ప్రత్యుత్పత్తికరయంత్రాలు చెడి దానివల్ల మనోశక్తి, కండరాల శక్తి తగ్గిపోతుంది. జీర్ణకోశము సరిగా పనిచేయదు. దానికి ఫలితంగా ఆకలి, అజీర్ణము లేక మలబద్ధకము, మూత్రవ్యాధి, మత్తు, జ్ఞాపకశక్తి తక్కువగుట, తలదిమ్ము, చికాకు, అలసట, గుండెబలహీనత మొదలైనవి యేర్పడుతవి.

ధాతుపుష్టి తగ్గిపోయినప్పుడు శుక్రసంజీవని అమోఘమైన ఆయుర్వేదచికిత్స. అది బౌషధాహారము, త్వరగా గుణమిస్తుంది. అది బౌషధరూపంగా జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది, నరాలను బలపరుస్తుంది, స్వప్నస్కలనాన్ని అరుకుంటుంది. ఆహారరూపకంగా, అది సులభంగా జీర్ణమౌతుంది, (ప్రత్యేకంగా అష్టాంగలవణాలతో) క్రొత్త రక్తం పుట్టిస్తుంది, కండరాన్ని బలపరుస్తుంది, సుడి బలపరుస్తుంది, వేయేల, శరీరాన్ని వృద్ధిపర్చి, ధాతుపుష్టిని చేకూరుస్తుంది. ఆరోగ్యంగా నున్నవారు సంసారసౌఖ్యం కూలంకషంగా అనుభవించటానికి శుక్రసంజీవిని యెక్కువ ఉపకరిస్తుంది.

శుక్రసంజీవన్
వెల రూ. 4/-

అష్టాంగలవణం
వెల రూ. -/8/-

అధ్యక్ష - డాక్టర్ జోగేశ్‌చంద్రఘోష్, యం. ఏ, ఆయుర్వేదశాస్త్రి, యఫ్. సి. యస్. (లండన్) యం. సి. యస్. (అమెరికా), లోగడ భగల్పూర్ కాలేజీలో రసాయన శాస్త్రోపాధ్యాయుడు.

ఉచితమైన బౌషధనిర్ణయ వివరాలకు వ్రాసుకోండి. కోరిన వారికి క్యాటలాగు పంపుతాము.

సాధనబౌషధాలయ-ఢక్కా.

పరిశుద్ధమైన అసలు ఆయుర్వేదౌషధములను తయారుచేయువారు.
ఇండియాలోను విదేశములలోను అంతట బ్రాంచీలు యేజన్సీలు కలవు.
17-ఏ, బ్రాడ్వే, మద్రాసు : లస్కార్ మహల్, వైజాగు.

ఆంధ్ర, దక్షిణదేశములు, వైజాగ్సు డోమినియనులకు సోల్ యేజంట్లు:—
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీస్టోర్సు, రేపల్లె, (గుంటూరుజిల్లా).
ప్రతిచోట యేజంట్లు కావలెను. మరతులకు వ్రాసికొనుడు.

మీకు జీర్ణశక్తి బాగుగా యుండినచో, మీరు రోగిగా భావింపబడరు. మీకపుడు అకస్మాత్తుగా ఏదో ఒకటి చేయవలసినదే జీర్ణశక్తి బాగుండును.

కాని మీకపుడు పరిగడుపు నిండినప్పుడు, అజీర్ణము యేర్పడును. దురవకములచేత ఉత్పత్తి యగును.

బైసురేటెడ్ మెగ్నీషియా 'Bisurated Magnesia' అజీర్ణమును క్షణములలో పోగొట్టును. మామూలు జీర్ణశక్తి చేకూర్చును.

బైసురేటెడ్ మెగ్నీషియా

S. I. 4

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము. లివర్ & స్ప్లీను నుండి లివరైట్టుతో కాపాడుడు.

లివరైట్టుకంపెనీ

హెడ్ ఆఫీసు : తణుకు వి॥ గోదావరి.

చ్యవనప్రాసలేహ్యం 4. క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥ వాటిని ఖండించి రక్తవృద్ధిని చ్యవను. తు॥ 20 ఔన్సులకు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శి. ఏ. అండు కో, ఆయుర్వేదసమాజం, సెరీదేపి, నెల్లూరుజిల్లా.

వేలు గణించండి

రేడియం బంగారంతో చేసిన నగలు అమ్మటానికి ఏజంట్లు కావాలి. ఒక జత చెవిపోగులు, ఒక జత గాజులు, రెండు ఉంగరాలు, 6 రూపాల బంగారం కాంపిలుగా పంపుతాము. ఉచితంగా పంపబడు ఏజన్సీవివరములకు వ్రాసుకోండి.

b-1 (2-94)

ALLIED TRADERS
P. B. 261, LAHORE.

షోలాపూరులో బాంబు ప్రేలుడు

బొంబాయిలో పరీక్షలు జరుగు స్థలముల పికెటింగు

మిమోగా జిల్లాలో పోలీసు ఉద్యోగుల హత్యలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బెంగ్లూరు, సెప్టెంబరు 29:— మైసూరు ప్రభుత్వప్రకటన ఇట్లు తెలుపుచున్నది.

మిమోగా జిల్లా మిమోగాస్పూరు తాలూకా అమల్దారు, ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు, ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, డఫేదారు పోలీసు బంట్రోతులు బెంగ్లూరుకు 200 మైళ్ల దూరమునగల ఇస్సూరుగ్రామానికి వెళ్లగా అక్కడి గ్రామస్థులు వారిపైబడి అమానుషంగా చావమోదిరి. అమల్దారు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అక్కడే చనిపోయిరి. ఆ సంఘర్షణలో గాయపడ్డ యితరులు చికిత్స పొందుచున్నారు. వారికి పుడు ప్రాణాపాయం లేదని తెలుస్తున్నది. నేరస్థులను పట్టుకొనుటకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

బొంబాయి :

నిమ్నజాతులకు సాముదాయిక జరిమానా మినహాయింపు

బొంబాయి, సెప్టెంబరు 29:— సూరత్ జిల్లాలో కొన్ని గ్రామాలపై విధింపబడ్డ సాముదాయిక జరిమానాలను అక్కడి నిమ్నజాతులవారు చెల్లింప నవసరంలేదని బొంబాయి ప్రభుత్వం ఉత్తరువు చేసెను.

బ్రోచ్‌బోర్డు రద్దు

బ్రిటిషు ఇండియా రక్షణకు ప్రతికూలమగు అక్రమచర్యలను ఆమోదిస్తూ తీర్మానం గావించిన కారణమున బ్రోచ్ జిల్లా స్థానికబోర్డును సెప్టెంబరు 29 నుండి 6 మాసాలవరకు బొంబాయి ప్రభుత్వం రద్దుచేసెను.

పరీక్షావాలు పికెటింగు

కళాశాలకు పాఠశాలలకు నేడుహాజరైన విద్యార్థుల సంఖ్య అల్పముగానే యుండెను. మెడికలు పరీక్షజరిగిన హాలుముందర పికెటింగు చేయుటకు యత్నం జరిగెను. కాని పోలీసులు ఆ యత్నమును భగ్నపరచిరి.

అహ్మదాబాదులో కర్ఫ్యూ ఉత్తరువు

అహ్మదాబాదు, సెప్టెంబరు 29:— నగరంలో ఒకచోట నగరానికి 5 మైళ్ల దూరంలో మరొకచోట రెండు ఈరేగింపులు జరుపయత్నం జరిగెను. పోలీసులు రెంటిని చెదరగొట్టిరి.

కర్ఫ్యూ ఉత్తరువు మరొకవారంరోజుల వరకు పొడిగింపబడింది.

రిపోర్టర్ల అరెస్టు

"సంజీవ్" పత్రిక రిపోర్టరు శ్రీ కృష్ణలాలుగారు 'సమాచార' పత్రిక రిపోర్టరు శ్రీ రఘుబీర్ దేశాయిగారు చేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయబడిరి.

ప్లీడరు అరెస్టు

సూరత్, సెప్టెంబరు 29:— స్థానిక ప్లీడరు శ్రీ నవనీతలాలు మోదీగారు నేడు చేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయబడిరి.

పూనాలో అరెస్టులు

పూనా, సెప్టెంబరు 29:— తిలక్ చౌకులో జాతీయ పతాకోత్సవం జరిపినందుకు యిద్దరిని పోలీసులు అరెస్టు చేసిరి.

బెల్గాములోనూ కొంత అల్లరులు జరిగినట్లు సమాచారము అందినది. కుర్డ్వాలిలో పోలీసు చావడి తగులబెట్టబడెను. పర్మిషన్ అనే చోట నొక కల్లు దుకాణమునకు నిప్పుపెట్టుటకు యత్నము జరిగెను.

షోలాపూరులో బాంబు ప్రేలుళ్లు

షోలాపూరు, సెప్టెంబరు 29:— ఈ నగరమున ఆదివారంనాడు మూడు చోట్ల బాంబులు ప్రేలెను. మొదటిది షోలాపూరుమిల్లువద్దను, రెండోది లక్ష్మీమిల్లువద్దను మూడోది కంబర్ ప్రాంతంలోను సంభవించెను. మొదటి ప్రేలుడులో ఒక స్త్రీకిని ఇద్దరు బిడ్డలకును గాయములకలిగెను. రెండో ప్రేలుడులో లక్ష్మీ మిల్లుపనివారు కొందరు గాయపడిరి. మూడో ప్రేలుడులో ఎవరూ గాయపడలేదు.

మధ్యరాష్ట్రం :

అమరావతిలో శిక్షలు

అమరావతి, సెప్టెంబరు 29:— అల్లరులు చేసిన నేరమునకు ఛార్జి చేయబడిన కొందరి కేసులతీర్పు నిన్న తెలుపబడెను. 21 మందికి ఖైదు శిక్షలు విధింపబడెను. ముఖ్యనాయకుడగు పంజాబ్‌రావుకు 5 యేండ్ల కఠినశిక్ష రూ. 1000 జరిమానా విధింపబడెను. తతిమ్మా ముద్దాయిలకు 1 సం॥ నుండి 3 యేండ్లవరకు పలుశిక్షలు విధింపబడెను. శిక్షింపబడ్డవారిలో ఒకడు మహమ్మదీయుడు.

బెంగాలు

రంగపూరు విద్యార్థుల సమ్మె ముగియుట

రంగపూరు, సెప్టెంబరు 28:— సెప్టెంబర్ 22 వ తేదీన ప్రారంభమైన రంగపూరు కాలేజ్‌కేల్ కాలేజీ విద్యార్థుల సమ్మె యీవారితో ముగిసెను. విద్యార్థులందరు తరగతులకు హాజరవుచున్నారు. ఏవో తమ యిబ్బందులను సడలింపుటకు చేసికొనేందుకు యీసమ్మెను విద్యార్థులు చేసిరికాని రాజకీయాలతో సంబంధమేదీ.

గౌహాతిజిల్లాకాంగ్రెసు అధ్యక్షుని అరెస్టు

గౌహతి, సెప్టెంబరు 28:— గౌహతిజిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు, వారి సతి దేశరక్షణనిబంధనలక్రింద అరెస్టు చేయబడిరి. టెజ్పూరులో సెప్టెంబరు 17 నుండి 144 సెక్షను ఉత్తరువు అమలులో నున్నది.

గౌహతి న్యాయవాద గ్రంథాలయ పికెటింగు ఒకరోజుమాత్రమే ఆపబడి మళ్లీ యథాప్రకారం సాగింపబడుచున్నది. స్థానిక విద్యాసంస్థలలో విద్యార్థులసంఖ్య స్వల్పముగానే ఉంటున్నది. పికెటింగుకూడా జరుగుచున్నది.

సిల్హెటులో అరెస్టులు

సిల్హెటు, సెప్టెంబరు 27:— ప్రస్తుత ఉద్యమసందర్భమున యిక్కడ యిప్పటివరకు 80 మంది అరెస్టు గావింపబడియున్నారు.

ఒకరిద్దరు పోలీసు ఇన్‌స్పెక్టరు కాలాపూరు మిడిల్‌స్కూలు హెడ్‌మాస్టరు కూడా అరెస్టుచేయబడిరి. మౌలవిబజారులో అరెస్టు అయిన ఉపాధ్యాయురాలు మిస్ ఉమాచక్రవర్తి, మిస్ లీనా దత్త అనువారిని సెక్యూరిటీ బైదీలుగా సిల్హెటు జైలులో నుంచియున్నారు.

కటకం విద్యార్థులు

కటకం, సెప్టెంబరు 29.— కటకంలో స్థానిక పాఠశాలలకు యింకా కొద్దిమంది విద్యార్థులు మాత్రమే హాజరగుచున్నారు.

కటకం, సెప్టెంబర్ 28:— గంజాంజిల్లా గంగపూరు పోలీసు స్టేషను ఆవరణలోని కరడబ్బాకి కాంగ్రెసు ఆశ్రమము, జయపూరుఖద్దరునిలయం, కోరాపుటి జిల్లా కోటపాడు కాంగ్రెసు కమిటీ ఆఫీసు ఆక్రమసంఘప్రయోజనములకై ఉపయోగింపబడుటచేత వాటిని 193 క్రిమినలు లా సవరణచట్టం 17వ సెక్షను ప్రకారం నిషిద్ధస్థలములుగా నిర్ణయించుచు ఎక్‌స్ట్రార్డినరీ గజెటులో ఒక ప్రకటన గావింపబడినది.

ధరల కంట్రోలు

(1-వ పేజీతరువాయి)

అధ్వాన్నమైనవి. వస్తువులు స్వేచ్ఛమైనందుకుగాను ప్రభుత్వమువారు తమ ఉద్యోగులకు అలవెన్సులనిచ్చి ఈ దుస్థితి నేదుర్కొనుచుండిరి. దీర్ఘదృష్టితో నాలోచించుచో ఈ పద్ధతి సరియైనదికాదు.

విమర్శకులకు ప్రత్యుత్తరము

ధరలు పెరుగుటవల్ల వ్యవసాయదారులకు లాభము కలుగునని యు, ఈ కారణము చేత అసలు ధరలకంట్రోలే అవసరము లేదనియు కొందరనుచున్నారు. కాని ఈ సందర్భమున ఒక్కవిషయ మాలోచింపవలెను. నాలాకాలమువరకు ధరలను కంట్రోలు చేయకుండానే యుంచిరి. స్థితిగతులు దుర్భరమైనప్పుడే కంట్రోలు ప్రారంభించిరి. ఇప్పటికిగూడ అన్ని వస్తువులమీద కంట్రోలు లేదు. కంట్రోలులేని ఆహార పదార్థములధర కంట్రోలున్న గోదుమల వంటి వస్తువుల ధరకంటె యెక్కువగా నున్నది.

రెండవది, కార్మికులు ఉత్పత్తి బాగుగా కొనసాగించినప్పుడే యుద్ధనిర్వహణము బాగుగా జరుగును. కార్మికులు పట్టణ ప్రాంతములలో నున్నారు. ఈకారణముల చేత ధరల కంట్రోలు అవసరము. ప్రస్తుత ధరలకంట్రోలు పద్ధతి నిష్ప్రయోజనమైనది. ఏ ఫలితములు కోరి ఈ పద్ధతి నవలంబించిరో ఆ ఫలితములు దానివల్ల కలుగలేదు. వ్యవసాయదారుడు ఎక్కువ ఆహార పదార్థములు పండించుటకు ప్రోత్సాహకరముగా నుండు చర్యలు గైకొనవలసియున్నది. ఆకర్షణీయమగు ధరలు నిర్ణయించుటవల్లనే యిది సాధ్యమగును. ఇంతియకాదు, సివిల్, దేశరక్షణావసరములు రెంటికి కావలసిన ఆహారపదార్థములను కొనుటకై ఒక సంస్థ యుండవలెను. ఒక్క గోదుమలపై మాత్రమే గాక యితర ధాన్యములపైన గూడ కంట్రోలు యేర్పరుచుటవసరము. కొనుగోళ్లుచేయుటకు, సరఫరాచేయుటకు కొద్ది మంది వర్తకుల నెంచుకొని, వారికి లైసెన్సులొసంగవలెను. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రీయ ప్రభుత్వములు అవసరములకై కొంత ఆహారపదార్థములను నిలువచేసి యుంచుకొనవలెను. చక్కెర, ఉప్పు, కిరసనాయిలు, బట్టలపైన కంట్రోలు విధింపవలెను. వాణిజ్య, యుద్ధ, రవాణాశాఖల మధ్య సంపూర్ణమగు పరస్పరసహకారభావముండుటవసరము. సంస్థానములను బ్రిటిషు ఇండియాతో సహకరించి, ధరల కంట్రోలు విధానములో సంపూర్ణముగా వానితోడ్పాటు పొందుటకుగాను భారతసంస్థానములతో రాయబారములు ప్రారంభించుటగూడ అవసరము.

ధరలు హెచ్చుకావు

వ్యవసాయశాఖ సభ్యుడగు సర్ జోగేంద్రసింగుగారి రిట్లు చెప్పిరి:—

పండితకుంజ్రూగారు గ్రామములకు వెళ్లి ప్రజలెట్లు జీవించుచున్నారో, పంటలు వారెట్లు పండించుచున్నారో వ్యవసాయదారునికి యెంతలాభము వచ్చుచున్నదో స్వయముగా చూడవలెనని కోరుచున్నాను. పండితు జీవితముగా చేసి, ఈ సమస్యకు సంబంధించిన విషయముల నన్నిటిని సమన్వయము చేయుచో ఆహారపదార్థముల ధరలు పెరిగెనను ఆరోపణము నిజమైనది కాదనియు, ధరలు హెచ్చుగా లేవనియు ఆయనకు రూఢికాగలదు. సదరు వ్యవసాయము యెడల పక్షపాత మలవరచుకొనవలెను. పాశ్చాత్యదేశములలో నవలంబింపబడుచున్న ధరలకంట్రోలు పద్ధతులను భారతదేశమునకు వర్తింపరాదు. ఎందుకనగా, పాశ్చాత్యదేశములయందలి స్థితిగతులకును, భారతదేశస్థితిగతులకును చాల భేదము కలదు.

గుత్త వసికిరాదు

ప్రభుత్వపు ప్రతిపక్షవర్గ నాయకుడగు రావ్ బహదూర్ రామశరణదాసుగారు తీర్మానమును సమర్థించుచు యిట్లు చెప్పెను:—

ప్రస్తుత ధరల కంట్రోలు పద్ధతి నిష్ప్రయోజనమైనదని ప్రతిపాదకుడు చెప్పిన మాటతో నే నేకీభవింతును. ప్రభుత్వమువారు ధాన్యము నిల్వుచేసి యుంచుకొని ఏ వస్తువు ధరదైనను, కంట్రోలుధరకు మించిపోయినప్పుడు, తమవద్ద నున్న ధాన్యమును విడుదల చేసి, ధరలను కంట్రోలు చేయవలెను. బియ్యము, ఆహార ధాన్యములకును గోళ్లకుగాను నుత్పత్తిదారులు చుట్టూ నంత మాత్రము యిష్టము లేదు.

సర్వ మమస్త మయ్యెను. (అ. ప్రె.)

విరామలీర్యాన నిరాకరణము

తమ పనులలో సహాయము చేయవలెనని కోరుటకు సైనికాధికారుల కధికార మెసంగుచు ఇండియా ప్రభుత్వమువారొక ఉత్తరువు గావించియుండిరి. ఈ ఉత్తరువును చర్చించుటకుగాను హుస్సేన్ ఇమామ్‌గారు నేడు స్టేట్ కౌన్సిలులో అడ్‌జోర్నమెంటు ప్రతిపాదనము గావింపగా, అధ్యక్షుడు ప్రతిపాదనమును నిరాకరించెను.

బర్మాంపూరులో పోలీసు కాల్పులు

(:)

సాముదాయిక జరిమానాల వసూళ్లకు ఆటంకము

నీలగిరి సంస్థానాధికారుల ప్రకటన

కటకం, సెప్టెంబరు 28:— ఒరిస్సా రాష్ట్రమంత్రి నీలగిరి సంస్థానం వారి ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

సెప్టెంబర్ 26 వ తేదీని సంస్థానపోలీసులు బర్మాంపూరు గ్రామంలో జనసమూహంచేత సుపాకులు ప్రేల్చవలసి వచ్చెను. తత్ఫలితముగా ఒకడు చనిపోయెను. మరొకడు గాయపడెను. అఖిలభారత కాంగ్రెసు కమిటీ నిశ్చయించినరీతిని కాంగ్రెసు ఉద్యమాన్ని యీ సంస్థానంలో కొనసాగింపనెంచిన శ్రీ శైలాస్ చంద్రమహంతి గారిని యితర కాంగ్రెసు నాయకులను అరెస్టు చేయగా యితర కాంగ్రెసువారుల ప్రోత్సాహంతో ఆగస్టు 24 వ తేదీని సుమారు 400 మంది జనులు జాతీయ పతాకముతో ఒక ఊరేగింపును ప్రధాన కార్యాలయముల వద్ద జరిపిరి. సంస్థానోద్యోగులందరు తమ ఉద్యోగాలకు రాజీనామా లివ్వవలెననియు, ఆలా చెయ్యకపోతే వారిని బహిష్కరించుట జరుగుననియు జనులు హెచ్చరించిరి. ఆన్ని చోట్ల హరతాళము కొంతవరకు జరుపబడెను. ప్రజలు ఉద్యోగులను పూర్తిగా బహిష్కరించిరి. మార్కెట్లు కొన్నిరోజులవరకు మూయబడెను.

ఉద్యోగుల బహిష్కరణము

ఒరిస్సా సంస్థానాల అసిస్టెంటు రాజకీయ ఏజెంటు ఆగస్టు 21 తేదీ కొన్నిగ్రామాలకు వెళ్లగా తమ నాయకులను జెయిలునుండివదలితే బహిష్కరణము మానునట్లు గ్రామస్థులు తెలిపిరి. తరువాత రాజకీయ ఏజెంటు సలహాప్రకారం 11 మంది నిర్బంధితులను సంస్థానంవారు వదలివేసిరి. విడుదలైన యీ నాయకులు రహస్యముగా అల్లరులను ప్రోత్సహింపసాగిరి. ఈ విషయం అధికారులకు తెలియగనే ఆనాయకులు సంస్థానం సరిహద్దులను దాటివెళ్ళి అక్కడనుండి ప్రజల ఆందోళనను ప్రోత్సహింపగడంగిరి. ఉద్యోగులు రాజీనామా నివ్వనియడల వారిని చంపుటో లేక వారి యిండ్లను తగులబెట్టుటో జరుగునని ప్రజలు భయపెట్టిరని కూడా ప్రకటన తెలుపుచున్నది.

పోలీసుస్టేషనువైదాడి

బర్మాంపూరు పోలీసు స్టేషనును సుమారు 200 మందికల గుంపు సమీపించి తాణా ఉద్యోగులను పలువిధములుగా బెదరించిరి. అపుడుపోలీసులుచింతామణిమహాపాత్రోను అరెస్టుచేసిరి. కాని వెయ్యిమంది గల జనసమూహము ఆతనిని పోలీసులకండి విడిపించెను. మళ్లీ సెప్టెంబరు 21 వ తేదీ ఉదయమున పోలీసీ లాతనిని అరెస్టు చేయుటకు కత్వాల్ గ్రామానికి వెళ్లినపుడు గుమస్తాలు లాఠీలతో సాయుధులైన జనులు సుమారు 4000 మంది చింతామణి అరెస్టును ఆటంకపరచుటకు సమావేశమైరి. అయితే కొంతసేపు అయినతరువాత గుంపు చెదరిపోయెను. 100 గ్రామాలమీద రూ 75904 జరిమానా విధింపబడెను.

తుపాకీలుప్రేల్చవలసిన అవసరము

సాముదాయిక జరిమానా వసూలుచేయుటకు రాజకీయ ఏజెంటు బర్మాంపూరు గ్రామానికి సెప్టెంబరు 26 వ తేదీని యితర పోలీసు బందోబస్తుతో వెళ్లెను. జరిమానా వసూలు ఆటంకపరచు నుద్దేశ్యంతో గుమస్తాలు యితరులతో సాయుధులైన సుమారు 2500 మంది నలుగురు పోలీసులపై దౌర్జన్యమునకు గమంగిరి. అపుడు పోలీసులు తుపాకులు ప్రేల్చవలసివచ్చెను. తత్ఫలితముగా ఒకడు మరణించెను. మరొకడు గాయపడెను. మూడోవ్యక్తికి లాఠీదెబ్బ తగిలెను.

ప్రభుత్వమువారి ఉత్తరువు గురు జనవరిలో జారీచేయబడి యుండినను, సదరు ఉత్తరువును వర్తింపజేయు సమయము వచ్చువరకు నది అమలులోనికి రాదని హుస్సేన్ ఇమామ్‌గారు వాదించిరి. "ఇప్పుడు ప్రభుత్వమువారు దానిని వర్తింపజేసిరి. కాని డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుకు విరుద్ధమగు విధమున దానిని వర్తింపజేసిరి. అవసరము కలిగిన ప్రాంతములలో మాత్రము దానిని వర్తింపజేయుటకు బదులు భారతదేశమున కంతటికిని వర్తింపజేసిరి" అని హుస్సేన్ ఇమామ్‌గారు చెప్పిరి.

ఇమామ్‌గారి వాదమును అధ్యక్షుడు నంగీకరింపలేదు. ప్రభుత్వమువారి ఉత్తరువు 1942 సం. జనవరి 2 వ తేదీన గావింపబడియుండుటచే ఈ విషయము అత్యంత ప్రాముఖ్యము వహించు విషయము కావలె చెప్పుచు ప్రతిపాదనమును ఆయన నిరాకరించెను. అ. ప్రె.

బర్మా ప్రభుత్వము

రైల్వే డిపార్టుమెంటు

బర్మా రైల్వేలపై క్లెయిములు

ఇందునూలంగా తెలియజేయునదేమనగా, బర్మా భాషీచేయక పూర్వము బర్మా రైల్వేలకు, సరఫరాచేసిన సరకులకు, చేసినపనికి, చేసిన సర్వీసులకు, లేక స్వంతదారుని పూచీపై గాకుండా రవాణాచేసిన లోటింగు కాలేజికి, లేక గుడ్సు ట్రాఫికుకు సంబంధించిన బిల్లులు చెల్లింపబడక ఎవరికైన వ్యక్తులకు గాని ఫరములకు గాని కంట్రాక్టర్లకు గాని బాకీ యున్నయెడల సదరు క్లెయిములన్నియు 1942 సం॥ అక్టోబరు 31-వ తేదీ లోపుగా బర్మా రైల్వే ఆకౌంట్ల కంట్రోలరు, బెలిగ్రాధ్ బిల్డింగు, సిమ్లాకు, దాఖలు చేసుకొనవలెను.

2 ప్రతి క్లెయితోనో, పాక్షికమైనంతవరకు, ఒరిజనల్సు, లేక బిల్లుల మూడ్లికేటు కాపీలు, పర్చేజి ఆర్డర్లు, డెలివరీ నోట్సు, సరకులు, పార్సిలు, లేక లగేజి రసీదులు, బిల్సు ఆఫ్ లేడింగ్, అగ్రిమెంటులు జతపర్చవలెను.

3. ఇదివరకే క్లెయిములు దాఖలుచేసుకుని, అవి అందినట్లు రశీదులు వచ్చినవారు తిరిగి దాఖలు చేసుకొనన క్కరలేదు.

సిమ్లా
22-9-1942

కార్యదర్శి, బర్మా ప్రభుత్వము,
రైల్వేశాఖ, సిమ్లా.

ఇసుకబస్తాలు, ఇటుకగోడలు

మీ ప్రాణములను కాపాడవచ్చును

లేనిచో

మీరు మీవద్ద ఇన్సూరుచేసుకొనినయడల మీ ఆశ్రితులను మేము కాపాడుదుము.

ప్రస్తుతము వెచ్చు ప్రీమియం అక్షరలేకుండనే, సివిలియనుల జీవితములకు యుద్ధాపాయమునుండి రక్షణ కలుగును.

చెల్లించిన క్లెయిములు	రూ. 26,00,00,000 లు మించి
అమలులోనున్న పాలిసీలు	రూ. 85,50,00,000 లకు దాటిన
1941 సం॥ సంవత్సరాదాయము సుమారు	రూ. 5,00,00,000
నిధుల మొత్తము దాదాపు	రూ. 30,00,00,000

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్

స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ పిఫ్. జి.టి. మద్రాసు, "గ్రేస్ విల్లా", స్టేషన్ రోడ్డు, గుంటూరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

రైళ్ల రాకపోకలు.

క్రొత్త టైంటేబిలు ది 1942 సం॥ అక్టోబరు 1-వ తేదీ లగాయతు అమలులోకి వచ్చును. ముఖ్యమైనమార్పులు యీ దిగువ చూయున్నవి. వివరములకు, స్టేషన్లలో ప్రదర్శింపబడు షీట్ టైంటేబిలందు చూడగోరెదము.

నార్త్-ఈస్టు లైను

నెం. 8 డౌన్ గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్ కావలి, సింగరాయకొండ, టంగుటూరు, నిడుబ్రోలు స్టేషన్లవద్ద ఆగదు.

నెం. 4 అప్ గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్ నిడుబ్రోలు, బాపట్ల, సింగరాయకొండ, టంగుటూరు, కావలి స్టేషన్లవద్ద ఆగదు.

నార్త్-వెస్టు లైను

నెం 21 డౌన్ ఎక్స్‌ప్రెస్ మద్రాసులో గం 7-40 లకు బయలు గం 7-45 బయలుదేరి రాయచూరునకు గం 20-10 లకు బయలు గం 21-0 లకు చేరును.

నెం. 6 అప్ మెయిలు రాయచూరులో గం 14-50 లకు బయలు గం 14-55 బయలుదేరి మద్రాసునకు గం 6-5 లకు బయలు గం 6-20 లకు చేరును.

నెం. 22 అప్ ఎక్స్‌ప్రెస్ రాయచూరునందు గం 5-50 లకు బయలు గం 6 లకు బయలుదేరి మద్రాసునకు గం 18-10 లకు బయలు గం 18-45 లకు చేరును.

సౌత్-వెస్టు లైను

నెం. 23 డౌన్ ఎక్స్‌ప్రెస్ మద్రాసునందు గం 12-15 లకు బయలు గం 10-55 లకు బయలుదేరి బెంగుళూరుసిటి గం 20-0 లకు బయలు గం 19-55 లకు చేరును. ట్రైయిను ఆరకి, నున్నల్, మోలింగరు, విరించిపురం, వలత్తూరులవద్దగూడ ఆగును.

నెం. 45 డౌన్ యస్. ఐ. ఆర్. బ్లూమౌంటెన్సు ఎక్స్‌ప్రెస్ మద్రాసు గం. 20-15 లకు బయలు గం. 20-0 లకు బయలుదేరి జోలార్‌పేటకు గం. 1-1 బయలు గం. 1-11 లకు చేరును.

నెం. 7 డౌన్ మెయిల్, మద్రాసు నుంచి గం. 21-0 లకు బయలు గం. 20-15 బయలుదేరి బెంగుళూరు సిటి గం. 7-0 లకు బయలు గం. 7-10 లకు చేరును.

నెం. 19 డౌన్ ప్యాసెంజరు, మద్రాసు నుంచి గం 21-10 లకు బయలు గం 21-5 లకు బయలుదేరి బెంగుళూరు సిటి గం 11-35 లకు బయలు గం 11-40 లకు చేరును.

నెం. 8 అప్ మెయిలు బెంగుళూరు సిటి నుంచి యిప్పటివలెనే గం 20-40 లకు బయలుదేరి మద్రాసునకు గం 6-20 లకు బయలు గం 6-5 లకు చేరును.

నెం. 24 అప్ ఎక్స్‌ప్రెస్ బెంగుళూరు సిటి నుంచి గం 7-20 లకు బయలు గం 7-30 లకు బయలుదేరి మద్రాసునకు గం 14-45 లకు బయలు గం 15-55 లకు చేరును. ఈ ట్రైయిను వలత్తూరు, విరించిపురం, మోలింగరు, నున్నల్, ఆరకివద్ద గూడ ఆగును.

నెం. 16 అప్ ప్యాసెంజరు బెంగుళూరు సిటి నుంచి గం 9-30 లకు బయలు గం 9-0 లకే బయలుదేరి మద్రాసునకు గం 20-50 లకు బయలు గం 20-40 లకు చేరును.

నెం. 7,8,23,24 ట్రైయినులు బెంగుళూరు ఈస్టువద్ద ఆగవు.

సుబర్బన్ బండ్లు

నెం. 51 [illegible] (డెయిలీ) మద్రాసు (సెంట్రలు) నుంచి గం 9-15 లకు బయలు గం 8-2 లకే బయలుదేరి పల్లావరం గం 9-50 లకు బయలు గం 8-30 లకే చేరును.

నెం. 67 [illegible] (డెయిలీ) గం 6-16 లకు రాయపురంనుంచి గాకుండా గం 9-25 లకు మద్రాసు(సెంట్రలు) నుంచి బయలుదేరి ఆవడికి గం 7-10 లకు బయలు గం 10-20 లకు చేరును.

నెం. [illegible] (డెయిలీ) మద్రాసు సెంట్రల్ నుంచి గం 11-0 లకు బయలు గం 12-0 లకు బయలుదేరి ఆవడికి గం 11-55 లకు బయలు గం 12-56 లకు చేరును.

నెం. 121 [illegible] (ఆదివారమునిరోజులు) మద్రాసు సెంట్రలునుంచి గం 18-0 లకు బయలు గం 19-16 లకు బయలుదేరి తిరువల్లూరునకు గం 19-19 లకు బయలు గం 20-34 లకు చేరును.

కొద్ది దిగాకనుపించు దగ్గుగాని లేక పడిసెముగాని తుదకు ఎట్టిప్రమాద స్థితికి తెచ్చునో నీవు చెప్పలేవు. అలస్యము చేయకవానికి 'సిరోలిన్ రోచ్' వాడుము.

సిరోలిన్ 'రోచ్'

పెద్దవారికి, పిల్లలకుగూడా సంభవించు శ్వాసకోశముల జబ్బులకు క్షేమకరమగు టానికు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.